DATE: 19-06-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

ఆదివారం 19 జూన్, 2022

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

సంపుటి(Volume) : 3
సంచిక(Issue) : 68

పేజీలు - 08
వెల: రూ 5/-

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

prajamantalu.com

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



అగ్నిపథ్ నిర్ణయాన్ని తక్షణమే రద్దు చేయాలి
రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కు వినోద్ కుమార్ లేఖ 2లో



రామానంద తీర్థ సంస్థను సందర్శించిన రాష్ట్ర బీసీ కమిషన్ 5లో

# పదిశాతం రిజర్వేషన్లు

- అగ్నిపథ్‌పై ఆందోళనలతో కేంద్రం మరో కీలక నిర్ణయం
- అగ్నివీరులకు రక్షణ శాఖలో ఉద్యోగాలు
- సాయుధ బలగాలు, అసోం రైఫిల్స్ విభాగాల్లో రిజర్వేషన్లు
- కేంద్ర హోంశాఖ శనివారం ప్రకటన

**న్యూఢిల్లీ,జూన్18:**
అగ్నిపథ్‌పై ఆందోళనలు.. కేంద్రం మరో కీలక నిర్ణయం తీసుకుంది. సైన్యంలో తాత్కాలిక నియామకాల కోసం కేంద్రం తీసుకొచ్చిన అగ్నిపథ్ పథకంపై ఆందోళనలు చెలరేగుతున్న వేళ.. మోదీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పథకంలో భాగంగా అగ్నివీరులకు.. కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, అసోం రైఫిల్స్ నియామకాల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పించనున్నట్లు కేంద్ర హోంశాఖ శనివారం ప్రకటన జారీ చేసింది.అలాగే ఈ రెండు బలగాల్లో చేరడానికి కావాల్సిన గరిష్ఠ వయోపరిమితిలోనూ అగ్నివీరులకు - మిగతా 2లో



## పోలీసులు అదుపులో
# సూత్రధారి

### సికింద్రాబాద్ అల్లర్లలో కీలక సూత్రధారి గుర్తింపు

- సూత్రధారి సుబ్బారవు అరెస్ట్
- ఘటనలో 52మంది అరెస్ట్
- దాడులల్లో 200 మంది ప్రమేయం ఉన్నట్లు గుర్తింపు
- సాధారణస్థితికి చేరుకున్న సికింద్రాబాద్
- ప్రయాణికుల రాకతో మళ్లీ రద్దీ
- దాడితో భారీ ఆస్తినష్టం
- దాదాపు 12కోట్లు నష్టం జరిగిందన్న రైల్వే

**హైదరాబాద్,జనవరి16:**
సికింద్రాబాద్ స్టేషన్?లో శుక్రవారం జరిగిన విధ్వంసానికి కీలక సూత్రధారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సాయి డిఫెన్స్ అకాడమీ ఓనర్ ఆవుల సుబ్బారావును ఖమ్మం జిల్లాలో అదుపులోకి తీసుకున్నారు. నిరసనల వెనుక సుబ్బారావు హస్తం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. హకీంపేట్ ఆర్మీ సోల్జర్స్ పేరుతో వాట్సప్ గ్రూప్ క్రియేట్ చేసి హింసను ప్రేరేపించినట్లు విచారణలో తేలింది. ఏపీ, తెలంగాణల్లో 9 డిఫెన్స్ కోచింగ్ సెంటర్లు నడుపుతున్న ఆవుల సుబ్బారావు గురువారం రాత్రే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కు చేరుకున్నట్లు పోలీసులు గుర్తించారు. బోగీలకు నిప్పుపెట్టి, రైల్వే ఆస్తులను నష్టపరిచిన కేసులో 52 మందిని పోలీసులు అరెస్టు చేశారు. అల్లర్ల కేసును పోలీసులు కుట్ర కోణంలో విచారిస్తున్నారు. 200లకు పైగా అభ్యర్థులు అల్లర్లలో పాల్గొన్నట్లు గుర్తించారు. - మిగతా 2లో

# ప్రధాని మోడీ వెంటనే దిగిపోవాలి

- రాకేశ్ మృతదేహానికి మంత్రి ఎర్రబెల్లి నివాళి
- ఉద్రిక్తంగా మారిన రాకేశ్ అంతిమయాత్ర
- బిఎస్ఎన్ఎల్ కార్యాలయంపై దాడికియత్నం



**వరంగల్,జూన్18:**
ప్రధాని మోదీ ప్రజలకు క్షమాపణలు చెప్పి పదవి నుంచి దిగిపోవాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు డిమాండ్ చేశారు. అగ్నిపథ్ విధానం తీసుకొచ్చి దేశరక్షణతో ఆటలాడుకుం టున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సైన్యంలో ఔట్‌సోర్సింగ్ విధానం తీసుకురావడం దారుణమని విమర్శించారు. సైనికులను చంపి భావోద్వేగాలతో గెలవాలని మోదీ చూస్తున్నారని ఆరోపించారు. మోదీ విధానాలతో దేశం ఇప్పటికే నాశనమైపోయిందని చెప్పారు. ఎంజీఎం దవాఖాన వద్ద రాకేశ్ మృతదేహాని మంత్రి నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. మోదీ రైతులకు క్షమాపణలు చెప్పినట్లే యవతకూ చెప్పాలన్నారు. అగ్నిపథ్ ఆందోళనల్లో రాకేశ్ మృతిచెందడం చాలా బాధాకరమని వెల్లడించారు. ఆయన కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు.ప్రతిరంగాన్ని ప్రైవేటీకరించి, అమ్మేస్తున్నారని వెల్లడించారు. అనేక ప్రజావ్యతిరేక విధానాలతో రైతులకు తీవ్ర నష్టం చేశారని విమర్శించారు. బీజేపీ నేతలు రెచ్చగొట్టేలా మాట్లాడితే తరిమికొడుతామని హెచ్చరించారు. అగ్నిపథ్‌ను రద్దు చేసేవరకు పోరాడుతామని చెప్పారు. మోదీ సర్కార్ అన్ని వర్గాలను - మిగతా 2లో

# మోడీ పాలనపై తీవ్ర వ్యతిరేకత

- అగ్నిపథ్ నిరసనలు అందుకు నిదర్శనమన్న మంత్రి

**సూర్యాపేట,జూన్18:**
దేశంలో మోడీ పాలనపై వ్యతిరేకత పెరుగుతోందని..అగ్నిపథ్ నిరసనలు అందుకు నిదర్శనమని మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకు స్థాపన చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మాయమాటలతో మోడీ చేస్తున్నారని..ప్రజల సంక్షేమం మరచి కార్పొరేట్లకు దోచిపెడుతున్నారని ఆరోపించారు. కేంద్రం నూతన విద్యుత్ సంస్కరణలు విద్యుత్ సంస్థలకు ఉరితాళ్లేనని వ్యాఖ్యానించారు. రైతు చట్టాలపై పోరాడిన రైతులు ఇప్పుడు కేంద్ర విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సూచించారు. - మిగతా 2లో

## దిశలేని పథకం
# అగ్నిపథ్

- యువతకు అండగా కాంగ్రెస్ ఉంటుంది
- అహింసా పద్ధతిలోనే పోరాట ఉండాలి
- యువతకు సోనియా భరోసా



**న్యూఢిల్లీ,జూన్18:**
కేంద్రం కొత్తగా ప్రవేశపెట్టిన అగ్నిపథ్ స్కీమ్‌కు దిశలేదని కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఆరోపించారు. ప్రస్తుతం కాంగ్రెస్ అధినేత్రి సోనియా ఆస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. యువత స్వరాన్ని ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరమని ఆమె అన్నారు. దేశవ్యాప్తంగా ఆ స్కీమ్‌కు వ్యతిరేకంగా - మిగతా 2లో

## కేంద్ర అనాలోచిత నిర్ణయాలతో దేశం
# అట్టుడుకుతోంది

అగ్నిపథ్ పథకంతో ఆందోళనలు పట్టించుకోని ప్రధాని

అభివృద్ధి, సంక్షేమం టీఆర్ఎస్ లక్ష్యం

కేసీఆర్ నాయకత్వంలో అన్ని సమస్యలకు పరిష్కారం

**కొల్లాపూర్‌లో రూ. 170కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం**

మండిపడ్డ మంత్రి కేటీఆర్



**నాగర్‌కర్నూల్,జూన్18:**
టీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పని చేస్తుందని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని సమస్యలను పరిష్కరించు కుంటున్నామని అన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో రూ. 170 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా కొల్లాపూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేటీఆర్ ప్రసంగించారు. ఉమ్మడి రాష్ట్రంలో తాగునీటి కోసం అనేక సమస్యలను ఎదుర్కొన్నాం. తెలంగాణ ఏర్పాటు తర్వాత మంచి నీటి కష్టాలు లేవు. ఎండాకాలం వస్తే రైతుల నిర్బంధిస్తారని, విద్యుత్ అధికారులు సబ్ స్టేషన్లలో ఉండేందుకు భయపడేది. ఇప్పుడు కరెంట్ కష్టాలు కూడా లేవు. వివిధ ప్రభుత్వాల్లో కాని - మిగతా 5లో

## వరంగల్‌కు వెళ్లకుండా రేవంత్‌ను
# అడ్డుకున్న పోలీసులు

- రేవంత్ వాహనం కదలకుండా అడ్డుపడ్డ శ్రేణులు
- అరెస్ట్‌తో ఘట్‌కేసర్ వద్ద స్వల్ప ఉద్రిక్తత
- అగ్నిపథ్ పథకం వెంటనే రద్దు చేయాలన్న రేవంత్
- కేంద్రం తీరుతోనే దేశవ్యాప్తగా నిరసనలని వ్యాఖ్య
- రాకేశ్ శవయాత్రలో పాల్గొనకూడదా
- అడ్డోకోవడంలో అర్థం ఉందా: రేవంత్



**మేడ్చల్,జనవరి16:**
వరంగల్ వెళుతున్న పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో జిల్లాలోని ఘట్‌కేసర్ వద్ద ఉద్రిక్తత చోటుచేసు కుంది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో జరిగిన అల్లర్లలో ప్రాణాలు కోల్పోయిన రాకేష్ కుంటుంబాన్ని పరామర్శించేందుకు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి బయలుదేరారు. - మిగతా 2లో

## బాసర విద్యార్థులు ఆందోళన విరమించాలి

సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటున్నాం

మంత్రి సబిత ఇంద్రారెడ్డి వినతి

బాసరలో కొనసాగుతున్న విద్యార్థుల ఆందోళన

**హైదరాబాద్,జూన్18:**
బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ఆందోళన విరమించాలని మంత్రి సబిత ఇంద్రారెడ్డి కోరారు. శనివారం ఆమె మీడియాతో మాట్ఆడుతూ విద్యార్థుల సమస్యలు - మిగతా 2లో

## 5వ తరగతిలో ప్రవేశాల ఎంట్రెన్స్ ఫలితాల విడుదల

- మన గురుకులాలు అద్భుత ఫలితాలు సాధిస్తున్నయి
- జాతీయ పోటీ పరీక్షల్లో పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలి
- మంత్రి కొప్పుల ఈశ్వర్



**హైదరాబాద్ జూన్ 18 (ప్రజా మంటలు) :**
మన రాష్ట్రంలోని గురుకులాలు అద్భుత ఫలితాలు సాధిస్తున్నాయని, సమాజంలోని అన్ని వర్గాల వారికి నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఉచిత విద్యనందించాలనే దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద సంఖ్యలో గురుకులాలను నెలకొల్పడం జరిగిందన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,జనరల్ గురుకుల విద్యా సంస్థల సొసైటీలకు చెందిన పాఠశాలలో 5.వ తరగతిలో ప్రవేశాలకు సంబంధించిన ఫలితాలను మంత్రి కొప్పుల ఈశ్వర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా అధికారులతో గంటన్నర పాటు గురుకులాల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. - మిగతా 5లో

## ప్రజానాడి




## కాంగ్రెస్ కండువా కప్పుకోనున్న
# పీజేఆర్ కుమార్తె

### టీఆర్ఎస్‌ని వీడి కాంగ్రెస్‌లోకి విజయారెడ్డి



**హైదరాబాద్,జూన్18:**
తెలంగాణ కాంగ్రెస్ లోకి వలసలు ప్రారంభం అయ్యాయా? ఓ మాజీ నేత కూతురు టీఆర్ఎస్‌ని వీడి కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారా? అంటే అవుననే సంకేతాలు వినిపిస్తున్నాయి. టీఆర్ఎస్ లో కార్పోరేటర్ గా ఉన్న పీజేఆర్ కుమార్తె విజయారెడ్డి గత కొంతకాలంగా - మిగతా 2లో



జగిత్యాల పట్టణానికి చెందిన నక్క గంగాధర్ కు దళిత బంధు పథకం ద్వారా మంజూరైన టెంట్ హౌస్ ను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. పాల్గొన్న మున్సిపల్ ఛైర్మెన్ భోగ శ్రావణి ప్రవీణ్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ పంబాల రాము, నాయకులు పదాల శ్రీనివాస్, ఆనంద్ రావు, రాజ్ కుమార్, పవన్, క్రాంతి, వంశీ బాబు తదితరులు

## గౌరవెల్లి ప్రాజెక్ట్ వెంటనే ప్రారంభించాలి

### రెండో రోజు రైతు నిరసన దీక్ష, ధర్నా

**భీమదేవరపల్లి జూన్ 18 (ప్రజామంటలు):** గౌరవెల్లి ప్రాజెక్ట్ వెంటనే ప్రారంభించాలని భీమదేవరపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మార్పాటి మహేందర్




రెడ్డి ఆధ్వర్యంలో రెండవ రోజు రైతు నిరసన దీక్ష ధర్నాను నిర్వహించారు. రెండో రోజు కూడా హనుమకొండ జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, జెడ్పీటీసి వంగ రవి హాజరయ్యారు. ఈ దీక్షలో కొత్తకొండ గ్రామానికి చెందిన రైతులు, టీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల రైతుభందు కో. ఆర్డినేటర్ లాజరస్, కొత్తకొండ దేవస్థాన చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామి, ములుకనూర్ సర్పంచ్ ప్రెస్ కొమురయ్య, ఎంపీటీసీ రాజమణి - శ్రీనివాస్, కొత్తకొండ గ్రామ శాఖ అధ్యక్షులు టీచర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల అర్బన్, రూరల్, రాయికల్, సారంగా పూర్, బీర్ పూర్ ఐదు మండలాలకు చెందిన 29 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన దాదాపు 11 లక్షల రూపాయల విలువగల చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో లబ్దిదారులకు అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.

## అగ్నిపథ్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలి

**కోహెడ జూన్ 18 ( ప్రజామంటలు):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన అగ్నిపథ్ స్కీంను వెంటనే ఉపసంహరించుకోవాలని కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ టిఆర్ఎస్వి ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కోహెడ



మండలం రాంచంద్రపూర్ గ్రామంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఒకప్పుడు 'జై జవాన్.. జై కిసాన్' అనే వారని, మోదీ ప్రభుత్వం 'నై జవాన్.. నై కిసాన్' నినాదంతో పని చేస్తున్నదని ఎద్దేవా చేశారు. అగ్నిపథ్ నిర్ణయంతో దేశ యువత గొంతు నొక్కాలని మోడీ ప్రభుత్వం నిర్ణయించుకుందన్నారు. ఈ నిర్ణయంపై ప్రజలు, మేధావులు, సబ్బండ వర్గాలు స్పందించాలని కోరారు. మోడీ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు దేశ భద్రతకు పెను ముప్పుగా దాపరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదానీ సంపాదన పెంచేందుకే మోదీ పని చేస్తున్నారని, నిత్యం అదానీ సేవలో తరిస్తున్నారని విమర్శించారు. నేటి సికింద్రాబాద్ ఘటనపై బీజేపీ ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని, బీజేపీని గద్దె దించేందుకు యువత నడుం బిగించాలని చుక్క శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

### బస్ పాస్ ఛార్జీల పెంపు నిర్ణయాన్ని

## తక్షణమే వెనక్కి తీసుకోవాలి

**జనగామ జూన్ 18 (ప్రజామంటలు):** బస్ పాస్ ఛార్జీల పెంపు నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలనీ జనగామ ఆర్టీసీ డిపో కంట్రోలర్ కి ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం, సాదిక్ ఫౌండేషన్ చైర్మన్ న్యాయవాది సాదిక్ అలి మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్ పాస్ ఛార్జీల పెంపు నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మార్చి నెల నుండి నేటి వరకు 3 సార్లు బస్ ఛార్జీలు పెంచడం సరైనది కాదన్నారు. మొత్తం బస్ చార్జీలు, బస్ పాస్ ఛార్జీలు 150 శాతం పెంచారన్నారు.డీజిల్ సెస్ పేరుతో 5 రూపాయలు, జనరల్ బస్ పాస్ ఛార్జీలు 165 నుండి 400,5 కిలోమీటర్ల వ్యవధి దూరం గల విద్యార్థుల బస్ పాస్ ఛార్జీలు 115 నుండి 150 వరకు,35 కిలోమీటర్ల వ్యవధి దూరం గల విద్యార్థుల బస్ పాస్ ఛార్జీలు 335 నుండి 550 రూపాయల వరకు పెంచారన్నారు.




ఈ పెంచిన ఛార్జీలతో దాదాపు బస్ పాస్ ఛార్జీలు గతంకన్నా రెట్టింయినట్లు ఉందన్నారు. ఈ స్థాయిలో బస్ పాస్ ఛార్జీల పెంపు చదువుకునే గ్రామీణ ప్రాంత బలహీన వర్గాల విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. ఈ పెంపు చర్యలను ఆర్టీసీ యాజమాన్యం,ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో విద్యార్థినీ విద్యార్థులతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలకు ఆందోళనలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఒకవైపు విద్యార్థులు కరోణ కారణంగా చదువుకు దూరం అవుతున్న సందర్భంలో మరోవైపు బస్ చార్జీల పేరిట పూర్తి స్థాయిలో విద్యార్థులను చదువుకు దూరం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరి నశించాలని అన్నారు గోపురాలకు అనేక నిధులను కేటాయిస్తూ విద్యార్థులకు ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం సిగ్గుచేటని దాంతో ఊడిపోకుండా అధిక భారాలు మోపుతూ ఇబ్బందులకు గురి చేయడం సరైనది కాదని అన్నారు. వెంటనే ఆర్టీసీ చార్జీలను తగ్గించి పాత చార్జీలను అమలుచేయాలని అదే విధంగా విద్యార్థులందరికీ ఉచిత బస్సు పాస్ లను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## గ్రామపంచాయితి సిబ్బందిని సన్మానించిన ఎమ్మెల్యే రసమయి





**మానకొండూర్ జూన్ 18 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం గంగిపల్లి గ్రామంలో జరిగిన పల్లె ప్రగతి కార్యక్రమానికి రాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్మెన్ మరియు మానకొండూర్ శాసనసభ్యులు డా. రసమయి బాలకిషన్ ముఖ్య అతిథిగా హాజరై గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన వైకుంఠ రథాన్ని ప్రారంభించి, పల్లె ప్రగతి కార్యక్రమంలో ముఖ్య పాత్ర పోషించిన సిబ్బంది ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే రసమయి లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా వెళ్లి కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యే రసమయిని సన్మానిస్తూ తమ కృతజ్ఞతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు, సుడా ఛైర్మెన్ జీ. వి. రామకృష్ణారావు మరియు జడ్పిటీసీ తాళ్ళపల్లి శేఖర్ గౌడ్, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రగతిలో పాల్గొన్న ఎమ్మెల్యే, చైర్పర్సన్

**జగిత్యాల జూన్ 18 (ప్రజామంటలు):** పట్టణములో 4వ విడత పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా 47, 48 వార్డులలో మున్సిపల్ చైర్పర్సన్ డా.భోగ శ్రావణి ప్రవీణ్ అధ్యక్షతన నిర్వ



హించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు పారిశుధ్యం, ప్లాస్టిక్ వాడకం పట్ల అవగాహన కల్పిస్తూ, పట్టణ అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేశారు. మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ.... పట్టణ ప్రజల సహకారం తోనే ప్లాస్టిక్‌ని అంతం చేయవచ్చని ప్లాస్టిక్ అనేది కరగదు అనే విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. ప్రజలు ఇప్పటికైనా ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని ప్లాస్టిక్ పర్యావరణంతో పాటు మానవాళికి ముప్పు అని గుర్తించాలని అన్నారు.

ప్రజలు అందరు పట్టణ అభివృద్ధిలో భాగస్వామ్యులు అయి పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని, ఇంట్లోని చెత్తని తడి మరియు పొడిగా వేరు చేసి ఇవ్వాలని వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలిపారు. అనంతరం వార్డులో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే, మున్సిపల్ ఛైర్మెన్, నాయకులు, అధికారులు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ స్థానిక కౌన్సిలర్ చాంద్ పాషా, దేవేందర్ నాయక్, డిఈ రాజేశ్వర్, ఎమ్మర్వో నవీన్, కౌన్సిలర్స్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### గంజాయి రవాణా, విక్రయాల మూలాలు,

## కీలక వ్యక్తులపై పటిష్ట నిఘా ఉంచాలి

### సీజ్ చేసిన గంజాయి ని ఎస్ఓపి ప్రకారం డిస్పోసల్ చేయాలి

### జిల్లా అదనపు ఎస్పి రూపేష్ ఐపీఎస్

**జగిత్యాల జూన్ 18 (ప్రజామంటలు):** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా అదనపు ఎస్పి రూపేష్ ఐపీఎస్ గంజాయి



రవాణా, విక్రయాలు మరియు గంజాయి కి సంబదించిన కేసుల లో తీసుకోవలసిన చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా అదనపు ఎస్పి మాట్లాడుతూ.... జిల్లా పరిధిలో గంజాయి నియంత్రణ కోసం సిబ్బంది నుండిమొదలుకొని అధికారుల వరకు అందరు కృషి చేయాలనీ సూచించారు. ఇందు కోసం పోలీస్ స్టేషన్ల పరిధిలో గతంలో గంజాయి రవాణాకు పాల్పడిన వ్యక్తుల సమాచారంతో పాటు గంజాయి సాగు చేసిన వ్యక్తుల, సమాచారాన్ని సేకరించడంతో పాటు వారి ప్రస్తుత స్థితిగతులపై ఆరాతీయడంతో పాటు, గంజాయి వినియోగించే వారి సమాచారాన్ని కూడా సేకరించాల్సి వుంటుందని. గంజాయి రవాణాకు పాల్పడేవారి సమాచారాన్ని తెలుసు కోనేందుకు గాను పటిష్టమైన ఇన్ఫార్మర్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిల్లా లోని వివిధ పోలీస్ స్టేషన్ లలో స్వాధీనం చేసుకున్న గంజాయిని ఎన్‌డిపిఎస్ ఆక్ట్‌లో సూచించిన విధంగా ఎప్పటికప్పుడు డిస్పోసల్ చేయవలి ఉంటుందని, ఎన్ డి పి ఎస్ ఆక్ట్ లోని సెక్షన్ 52ఏ ప్రకారం సిజీ చేసిన గంజాయి ను ఎస్ ఓపి ప్రకారం డిస్పోసల్ చేయడానికి జాబితాను సిద్దం చేయాలనీ సూచించారు. పీటీలో ఉన్న గంజాయి కు సంబదించిన కేసులలో ఉన్న గంజాయి ను కూడా డిస్పోసల్ చేయడానికి జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. జిల్లా స్థాయి లో గంజాయి ని డిస్పోసల్ చేయడానికి ఒక కమిటిని నియమించడం జరిగిందని ఈ కమిటి సమక్షంలో గంజాయిని డిస్పోజల్ చేయడం జరుగుతుంది అని అన్నారు. ఈ సమావేశంలో డీసీఆర్ బి డిఎస్పీ రవీంద్ర కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, డీసీఆర్బి ఇన్స్పెక్టర్ దుర్గ, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ సరిలాల్, సి.ఐ. లు కిషోర్, కృష్ణకుమార్, రమణమూర్తి, శ్రీను, కోటేశ్వర్ సైబర్ క్రైమ్ ఎస్.ఐ. దినేష్, ఐటీ కోర్, డీసీఆర్బి సిబ్బంది పాల్గొన్నారు.

### ఇండ్ల స్థలాలను క్రీడాస్థలంగా నిర్మించే

## ప్రభుత్వ నిర్ణయం వెనక్కి తీసుకోవాలి

**రఘునాథపల్లి జూన్ 18 (ప్రజామంటలు):** జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఇబ్రహీంపురం గ్రామంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇండ్ల స్థలాలను క్రీడాస్థలం నిర్మించే ప్రభుత్వ నిర్ణయం వెనక్కి తీసుకునే వరకు పోరాటం ఆగదని



రఘునాథపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ అన్నారు.

శనివారం ఇబ్రహీంపురంలో జరుగుతున్న దర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.... గత కాంగ్రెస్ ప్రభుత్వం పేద బలహీన వర్గాలు ఎస్సీలకు ఫతేషాపూర్ ఇబ్రహీంపురం రెండు గ్రామ పంచాయతీల సర్వే నంబర్ 229 లో 3 ఎకరాల 16 గుంటల భూమి ని 120 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 95 గజాల చొప్పున ఇళ్ల స్థలాలు ఇచ్చారని, ప్రస్తుత టిఆర్ఎస్ ప్రభుత్వం లబ్ధిదారులకు ప్లాట్లను గుర్తించాలని పలుమార్లు గ్రామ సభలలో అధికారులకు స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చిన ఇంత వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని, ఈ ప్రభుత్వం డబుల్ బెడ్ రూములు ఇస్తామని చెప్పితే ఆశతో ఎదురు చూశారని, స్వంత ఫ్లాట్ ఉన్న వాళ్లకు 5 లక్షల రూపాయలు ఇస్తారనే ఆశగా ఎదురు చూస్తున్నారని అన్నారు. అలాంటివి ఏమి రాకపోగా ఐదారుగురు లబ్ధిదారులు ఇల్లు కట్టుకున్నారని, గతంలో మూడెకరాల భూమి ఇవ్వకపోగా ఉన్న ఈ భూములను లాక్కుంటే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. అధికారులు చేసిన తప్పిదం వల్ల ఎలాంటి లబ్ధి చేకూరే లేదని ఇప్పటికైనా తక్షణమే స్పందించి ప్లాట్లను కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నుండి సంఘీభావం తెలిపిన వారిలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ షబ్బీర్ మియా, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు కడారి చిన్న నగేష్, ఆర్యా నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు పోకల శ్రీనివాస్ గ్యార నాగరాజు, గ్యార నర్సింగరావు, గ్యార ఐలయ్య, ఎండీ యాకుబ్, పసులాడి రాకేష్, మేడిపల్లి నరేశ్, మాటురి పోషెట్టి, ఎం మహేష్, శ్రీధర్, సంపత్, సుద్దాల ఎల్లయ్య, పండుగ మల్లేష్, పండుగ మణెమ్మ, దేవమ్మా, రాములమ్మ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## జనగామలో అమ్మకు గౌరవం

**జనగామ జూన్ 18 (ప్రజామంటలు):** వాసవీ గెలాక్సీ క్లబ్, వాసవి గెలాక్సీ క్లబ్ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో సారలమ్మ ట్రస్ట్ చారిటబుల్ చైర్మెన్ డాక్టర్ మహంకాళి రాజేశ్వరరావు తల్లి వెంకటమ్మ జ్ఞాపకార్థం చేసిన ఆర్థిక సహకారంతో జనగామ జిల్లా కేంద్రంలోని బస్‌స్టాండులో పాలిచ్చే తల్లులు తమ పిల్లలకు



సౌకర్యంగా పాలిచ్చేందుకు వీలుగా అమ్మకు గౌరవం పేరుతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జనగామ జిల్లా డిసిపి పి. సీతారాం, వాసవీ క్లబ్ వి105 ఎ గవర్నర్ బెజగం రాజేశ్వరరావు, రీజియన్ చైర్మెన్ రాయకంటి రాజేశ్వర రావు, జోన్ చైర్మన్ ఉమా మహేశ్వర్ మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త, బస్ డిపో మేనేజర్ ఎ. లక్ష్మారెడ్డి, రాఘవేంద్ర హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి సీతారాం మాట్లాడుతూ.... ఇంత చక్కటి కార్యక్రమాన్ని చేపట్టిన వాసవీ గేలాక్సీ క్లబ్ కార్యవర్గాన్ని, దాత డాక్టర్ రాజేశ్వరరావు ను అబినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు గందె వేణు, కార్యదర్శి కాసాల సంతోష్ కుమార్, కోశాధికారి అయిత శ్రీకాంత్, వాసవీ క్లబ్ అధ్యక్షుడు సుభోద్ గుప్త, కార్యదర్శి నవీన్, కోశాధికారి జగన్, బస్‌స్టాండు స్టేషన్ మేనేజర్ యాదగిరి నటరాజ్, బొగ్గారపు శ్రీనివాసు, ఎర్రం ప్రసాద్, గొడిశాల శివరామకృష్ణ, లగిశెట్టి విజయ్, పులిగిళ్ళ సంజయ్ పాల్గొన్నారు.



### తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ద్వితీయ మహాసభలను

## జయప్రదం చేయండి : కరపత్రం ఆవిష్కరణ

**భీమదేవరపల్లి జూన్ 18 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ద్వితీయ మహాసభలు జూలై 1, 2, 3 తేదీల్లో సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ లో జరిగే మహాసభలు విజయవంతం చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు కొంగల రాంచంద్రారెడ్డి పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సమగ్ర వ్యవసాయ విధానం కోసం, పంటల ప్రణాళికను అమలు చేయాలని నిరంతరంగా పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్పు సంజీవరెడ్డి, నెట్టెం నారాయణ, వడ్డీ రాజారాం, శనిగరపు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్ పట్టణంలోని ప్రభుత్వ రాజ రాజేశ్వర డిగ్రీ కళాశాల ఆవరణలో నూతనంగా నిర్మించబోయే అమృత వర్షిణి ఆడిటోరియంకు మంత్రి గంగుల కమలాకర్, నగర మేయర్ సునీల్ రావు, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్‌తో కలిసి భూమి పూజ చేసారు. పాల్గొన్న డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి హరిశంకర్, కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు

## పట్టణ ప్రగతి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్

**హుస్నాబాద్ జూన్ 18 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా శనివారం రోజు హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలోనీ రెండో వార్డు లో కౌన్సిలర్ బోజు రమాదేవి రవీందర్ ఆధ్వర్యంలో పట్టణ ప్రగతి పనులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డి,



మున్సిపల్ కమిషనర్ సుంకే రాజ మల్లయ్య, శానిటేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజు, వార్డు ఆఫీసర్ జే, శంకర్, వార్డు ఆర్పి శ్రీలత, జవాన్ సారయ్య, ప్రభాకర్ మరియు మున్సిపల్ సిబ్బంది రెండో వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రుక్మాపూర్‌లో పల్లె ప్రగతి ముగింపు

**చొప్పదండి జూన్ 18 (ప్రజామంటలు):** 5వ విడత పల్లె ప్రగతి ముగింపు కార్యక్రమము రుక్మాపూర్ లో జరుగగా, మండల అధ్యక్షులు చిలుక రవీందర్ ముఖ్య అతిధిగా హాజరై గ్రామంలోని అభివృద్ధి



పనులు పరిశీలించినారు. పల్లె ప్రగతి అభివృద్ధి పనుల పరిశీలన అనంతరం అధ్యక్షులు సభను ఉద్దేశించి మాట్లాడుతు 5వ విడత పల్లె ప్రగతి కార్యక్రమము జరిగిన రోజువారి కార్యక్రమాలు అధికారులు, ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా ముగిసినాయని, ఇట్టి అభివృద్ధి స్వల్పకాలికంగా కాకుండా నిర్విరామంగా (365 రోజులు) జరగాలని, అప్పుడే గ్రామాలు అభివృద్ధి పథంలో ఉంటాయని తెలిపారు. 5వ విడత పల్లె ప్రగతిలో ముఖ్యంగా హరితహారం, సానిటేషన్, త్రాగునీరు, క్రీడా మైదానాల అభివృద్ధి ఎంతో అభివృద్ధి చెందాయని, ఇలాంటి అభివృద్ధి రోజు ఉండాలని, అధికారులు నిరంతరంగా సమీక్షించాలని మరియు ప్రజల భాగస్వామ్యం ఉండాలని కోరారు. కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చిలుక లింగయ్య, ఎం.పి.డి.ఓ, స్వరూప, ఎం.పి.ఓ, రాజగోపాల్, గ్రామ ప్రత్యేక అధికారి, వంశీ కృష్ణ, ఉప-సర్పంచ్ ముద్దసాని చిరంజీవి, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఎం.పి.టి.సి, ముద్దసాని రంగయ్య పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న చేవెళ్ల స్వామి

**జనగామ జూన్ 18 ( ప్రజామంటలు):** జనగామ జిల్లా వైయస్సార్ టి పి ఐ.టి వింగ్ అధ్యక్షులు మేడ ప్రశాంత్ పుట్టినరోజు సందర్భంగా



పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన వైయస్సార్ టిపి జనగామ నియోజకవర్గ కోఆర్డినేటర్ చేవెళ్ల స్వామి.ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ బలోపేతం కోసం ప్రతీ ఒక్కరు కష్టపడి పని చేయాలని అన్నారు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా టౌన్ అధ్యక్షురాలు చెప్యాల వసంత, సుభద్ర యాదవ్, లింగాల ఘన్పూర్ మండల అధ్యక్షుడు దేవరాజు ఆంజనేయులు, బచ్చన్నపేట మండల అధ్యక్షుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విపక్షాల అనైక్యతే మోడీ బలం!

భారత రాజకీయాల్లో మార్పు వస్తుందని ఆశించిన వారంత భంగపడుతూనే ఉన్నారు. రాజకీయాలు మారాలని కోరుకుంటున్న ప్రజలకు భవిష్యత్ అంధకారంగానే ఉంది. బిజెపితో మార్పు వస్తుందని ఆశించిన వారికి పెద్దగా ఆశ కనిపించడం లేదు. మోడీ ద్వయం తమ దోవలో తాము పర్యటిస్తున్నారు. విపక్షాల్లో అంతకు మించిన నైరాశ్యం కనిపిస్తోంది. ఏ ఒక్క పార్టీ కూడా ప్రజల్లో బలంగా తమ వాణిని వినిపించే శక్తి లేకుండా పోతోంది. రాష్ట్రపతి ఎన్నికలనే తీసుకుంటే ఉమ్మడిగా ఓ సమర్థుడైన నేతను దేశ ప్రజల ముందు ఉంచలేకపోయారు. మమతా బెనర్జీ నిర్వహించిన అఖిలపక్ష భేటీకి పలు పార్టీలు డుమ్మాకొట్టాయి. ఇక్కడే వారిలో ఐక్యత లేదని తేలిపోయింది. అలాగే ఇన్నేళ్లుగా రాజకీయం చేస్తున్నా..వారికి ఒక్కడంటే ఒక్క మంచి నేత రాష్ట్రపతి అభ్యర్థిత్వం కోసంకనిపించక పోవడం ఆశ్చర్యంగా ఉంది. ఎన్‌డిఏకు వ్యతిరేకంగా ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టినా ఎలాంటి లాభం ఉండదు. కానీ ధీటైన అభ్యర్థిని, ప్రజలు ఆమోదించే వ్యక్తిని రాష్ట్రపతిగా ప్రతిపాదించడానికి వారికి 130 కోట్లలో ఒక్కరు కూడా కానరాలేదు. దీంతో వీరిలో ఐక్యత లేదని అటు ప్రజలకు..ఇటు ప్రధాని మోడీకి తెలిసింది. ప్రత్యమ్నాయ రాజకీయాలంటూ బయలుదేరిన వారు మోడీని ఢీకొనే సత్తాను ప్రదర్శించలేక పోతున్నారు. కలసి నడుద్దామన్న ఆకాంక్ష కానరావడం లేదు. దేశ రాజకీయాల్లో విపక్షాలు ఇంతగా డీలా పడ్డ ఘటనలు గతంలో లేవు. ఎందుకంటే అన్ని ప్రాంతీయ పార్టీల నేతలు అవినీతిలో కూరుకుని పోయారు. రాజకీయాల్లో ఎవరు అక్రమాలకు పాల్పడ్డా వారిపై చర్యలు తీసుకోవాల్సిందే. కాని ఆ చర్యలు వేగంగా, న్యాయసమ్మతంగా, చట్టప్రకారం జరగాలి. పార్టీలతో సంబంధం లేకుండా రాజకీయ అవినీతిని దును మాడాల్సిన అవసరం ఉంది. ప్రజలు పన్నుల రూపంలో కడుతున్న డబ్బును వృధా చేస్తున్న వారిని, అధికారాన్ని అడ్డం పెట్టుకుని అవినీతికి పాల్పడుతున్న పార్టీలను, పాలకులకు కఠినంగా శిక్షలు పడాల్సిందే. అయితే ఇప్పటి వరకూ దేశంలో ఏ రాజకీయ నాయకుడిపై ఉన్న ఆరోపణలపైనా వేగంగా విచారణ జరిగి శిక్షపడిన దాఖలాలు లేవు. ఈ క్రమంలో నిబద్ధ రాజకీయాలు చేయడంలో ప్రాంతీయపార్టీలు పూర్తిగా విఫలం అయ్యాయి. భారతీయ జనతా పార్టీని ఎదుర్కొనడం ఎలా అన్నదే దేశంలో కాంగ్రెస్‌తో సహా అన్ని రాజకీయ పార్టీలసమస్యగా మారింది. కేంద్రంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రత్యర్థులపై అన్ని ఆయుధాలను ప్రయోగిస్తోంది. ప్రత్యర్థులను బలహీన పరిచేందుకు వీలైన అన్ని శక్తియుక్తులను ప్రయోగి స్తోంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఈడీ విచారణలో పాల్గొన్నారు. కొవిడ్ నుంచి కోలుకున్న తర్వాత సోనియాగాంధీ కూడా ఈ విచారణలో పాల్గొనాల్సి వస్తుంది. దేశంలో ప్రతిపక్షాలకు చెందిన ప్రతి ముఖ్య నాయకుడూ ఆత్మరక్షణలో ఉన్నారనడానికి ఇది నిదర్శనం. కాంగ్రెస్‌లో రాజకీయంగా కొంత కదలిక వస్తున్న నేపథ్యంలో కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ఈ కేసులు పెట్టారని, రాజకీయంగా, ఆర్థికంగా తమను బలహీనం చేసేందుకే ఈ చర్యలు ప్రారంభించారని ఆ పార్టీ నేతలు ఆందోళనలకు సైతం దిగారు. ఢిల్లీలో ఇడి విచారణకు హాజరైన రాముల్‌కు మద్దతుగా ర్యాలీలు తీసారు. అన్ని రాష్ట్రాల్లో ఆందోళనలు చేశారు. కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే తమపై కేసులు పెట్టారన్న పేరుతో కాంగ్రెస్ రాజకీయ హడావిడి చేయడం ఆశ్యర్యంగా ఉంది. నిజానికి గతంలో కాంగ్రెస్ నేతలను అరెస్టు చేసినప్పుడు ఎప్పుడూ పార్టీ బలసమీకరణ చేయలేదు. ఇప్పుడు రాహుల్ గాంధీ ఈడీ కేసు విచారణకు వెళ్లాల్సి వస్తే మాత్రం ముఖ్యమంత్రులు, ఎంపీలు, వర్కింగ్ కమిటీ సభ్యులతో సహా వేలాది మందిని ఢిల్లీ వీధుల్లో సమీకరించారు. ఈడీ ఆఫీసు ముందు ధర్నాకు దిగారు. నిజానికి కాంగ్రెస్ సైతం గతంలో న్యాయవ్యవస్థతో చెలగాట మాడింది. ఈ వాస్తవం తెలిసినందువల్లే



కేంద్రంలోని ప్రస్తుత బిజెపి ప్రభుత్వం అదే గేమ్‌ను ఆడుతోంది. ఇడి దాడులతో ఇప్పుడు ప్రతిపక్షాల ఉనికికే ప్రమాదం ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ కారణంగానే ఇప్పుడు ప్రతిపక్షాలు కలిసికట్టుగా బిజెపిని ఎదుర్కోవడానికి సిద్ధపడుతున్నాయి. కలిసికట్టుగా లేకపోతే తాము ఏకాకి అవుతామని, అప్పుడు మోదీ తమను అంతమొంది స్తారని వాటికి తెలుసు. అందుకే రాజకీయ కార్యాచరణ పేరుతో అవి ఏకం అయ్యేందుకు ప్రయత్నిస్తు న్నాయి. రాష్ట్రపతి ఎన్నికలు ఇప్పుడు వాటికొక అవకాశాన్ని కల్పించినా దీనిని సద్వినియోగం చేసుకోలేక పోతున్నాయి. ÷ాష్ట్రపతి ఎన్నికలకు సంబంధించి ఎన్డీఏ వద్ద బలం 49 శాతం మాత్రమే ఉన్నది. ఎన్డీఏ యేతర పక్షాల బలం 51 శాతం మేరకు ఉన్నది. కాని బిజూ జనతాదళ్, వైసీపీ, చిన్నా చితక పార్టీలు మద్దతునిస్తే బిజెపికి మరో ఏడు శాతం బలం చేకూరుతుంది. అందువల్ల 56 శాతం పైగా ఓట్లతో బిజెపి అభ్యర్థి అవలీలగా గెలిచే అవకాశాలున్నాయి. ఇతర పార్టీలను ఆకర్షించి తమ వైపుకు తిప్పుకోవడంలో మోదీ సిద్ధహస్తులు. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో బిజెపి స్వతంత్రులు, చిన్నా చితక పార్టీలనే కాదు, కాంగ్రెస్ సభ్యులను కూడా తమ వైపుకు తిప్పుకోగలిగింది. అందువల్ల మహారాష్ట్ర, హర్యానా, కర్ణాటకల్లో బిజెపి అదనపు సభ్యులను గెలిపించు కోగలిగింది. ఇదే రణతంత్రాన్ని బిజెపి రాష్ట్రపతి ఎన్నికల్లో ప్రయోగిస్తుందనడంలో సందేహం లేదు. అయినప్పటికీ తమ బలాన్ని సమీకరించు కుని భావి కార్యాచరణ వైపు మొగ్గేందుకు రాష్ట్రపతి ఎన్నికలు తోడ్పడతాయని ప్రతిపక్షాలు భావించినా..బలంగా పనిచేయలేక పోయాయి. పరిస్తితి చూస్తుంటే దేశంలో బిజెపికి వ్యతిరేకంగా ఇవాళ ఏ ఒక్క పార్టీ బలపడే అవకాశాలు కానరావడం లేదు. ఉమ్మడి కార్యాచరణ ద్వారానే బిజెపిని వివిధ పార్టీలు ఎదుర్కోగలవు. బిజెపిని ఎదుర్కోగల బలమైన పార్టీ లేనందువల్లే ప్రాంతీయ పార్టీలు ఐక్యం కాలేకపోతున్నాయి. కేసిఆర్ లాంటి నేతలు కూడా వివిధ రాష్ట్రాల్లో తిరిగినా లాభం కనిపించడం లేదు. దీనికితోడు ఎవరికి వారు తామే మోడీకి ప్రత్యామ్నాయనమి అతిగా ఊహించుకుంటున్నారు. తామంతా సచ్చీలురమని అనుకుంటున్నారు. ఇడి కేసులు వస్తే అంతా తోక జాడించే రాకలు తప్ప మరోటి కావు. వీరు తమరాష్ట్రాల్లో ఉన్న వ్యతిరేకతను గుర్తించడం లేదు. అంతా ఫీల్‌గుడ్వ్యయహారంతో జాతీయరాకీయాలు నడపాలని అనుకుంటున్నా ఇప్పట్లో సాధ్యం కాకపోవచ్చు.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్.

# పారేయబడ్డ గుండీ

ఒక ఊరిలో ఒక దర్జీ ఉన్నాడు. అతడు రకరకాల బట్టలను ఎవ్వరికీ కావాల్సిన విధంగా వారికి కుట్టి ఇస్తాడు. పిల్లల బట్టలు కుట్టడంలో ఇంకా నేర్పరి. చొక్కాలు, లాగులు పిల్లలకు అమిరేలా కుట్టిస్తుండటంతో అందరూ అతని దగ్గరకే వస్తారు.

ఒక రోజు సాయంత్రం దర్జీ చొక్కకు గుండీలు వేగంగా కుడుతున్నాడు. రేపటి నుంచి స్కూళ్ళు తెరుస్తుండటంతో అందరూ తొందరపడుతున్నారు. అందుకే చాలా వేగంగా కుడుతున్నాడు. గుండిలా డబ్బాలో నుంచి ఒక్కో గుండిని తీసి చకచకా కుడుతున్నాడు. అదే క్రమంలో ఒక గుండిని బయటకు తీశాడు. దానిని కుట్టబోగా దాంట్లో ఉన్న నాలుగు రంధ్రాలు కలిసిపోయి ఉన్నాయి. 'ష్' అనుకుంటూ చేతిలో గుండిని కోపంగా విసిరి కొట్టాడు. ఆ గుండి ఎక్కడో మూలాన పడిపోయింది. దాంతో అక్కడున్న చొక్కాలన్నీ ఫక్కుమని నవ్వాయి. దర్జీచేత కుట్టబడి వచ్చిపోయేవారికి కనువిందుచేసే హాంగర్ కు తగిలించి ఉన్నాయి చొక్కాలు. ఆ చొక్కాలన్నింటిలో పసుపురంగు చొక్కా మరి మిడిసిపడుతూ నవ్వుతోంది.

దర్జీ విసిరేసినందుకన్నా చొక్కా నవ్వినందుకు గుండి ఎక్కువగా బాధపడింది. ఆ తర్వాత తనవంక చూసుకుంది. మిగతా గుండిలకు వలె నాలుగు రంధ్రాలూ విడివిడిగా కాక కలిసిపోయి ఉన్నాయి. ఈ వైకల్యం ఎప్పుడుందో తెలియదు. బహుశా పుట్టుకతోనే వచ్చి ఉంటుంది. తానూ ఇంతవరకు గమనించలేదు. అయిన ఎవరికైనా ఏదైనా వైకల్యం ఉంటే ఇలాగే ఎగతాళి చస్తారా? వైకల్యం ఉన్నవాళ్ళకి డిత్యం చెప్పడం పోయి వాళ్ళనింకా మనస్తాపం చెందేలా బాధపెడతారా ఎవరైనా! అయిన గుండెకు రంధ్రాలు పడితేనే ఈ రోజుల్లో డాక్టర్లు సరిచేస్తున్నారు. ఆఫ్ట్రాల్ , నాకు కలిసిపోయిన రంధ్రాలను విడదీయలేరా! అప్పుడు నేను కూడా చొక్కకు కుట్టబడి నా విధులు నేను నిర్వహిస్తాను కదా! నేను కూడా చక్కగా ఏ బాలుడి గుండెపైనో గర్వంగా నిలబడతాను కదా! ఇలా పరిపరి విధాల ఆలోచిస్తూ బాధపడింది గుండి.

అంతలో దర్జీ బయటకు వెళ్లడంతో మిగతా గుండిలాన్ని వచ్చి ఈ గుండిని ఓదార్చాయి. 'నువ్వేమీ బాధపడకు నవ్విన నాపచేనే పండుతుంది' అంటూ కన్నీళ్లు తుడిచాయి. తర్వాత చొక్కాల వైపు తిరిగి ఇలా అన్నాయి %--% 'మీరేందుకు నవ్వారు? గుండి కింద పడిపోయినందుకు సానుభూతి చూపించకుండా అలా నవ్వవచ్చా?'

దాంతో అక్కడ హాంగర్ కు తగిలించిన చొక్కల్లోని పసుపురంగు చొక్కా ముందుకొచ్చి 'నవ్వక ఏం చేయమంటావు! మేమంటే మనిషి ఒంటిమీద ఉండేవాళ్ళం. రంగురంగుల్లో, రకరకాల డిజైన్లలో ఉంది మనిషికి అందాన్నిస్తాం. మానవ నాగరికతకు చిహ్నం మేం. అలాంటి మాతో మీకు పోటీ ఏమిటి? మేం నవ్వితే నువ్వు నిలదీయటమేమిటి? అంది దర్పంగా.

'మీ గొప్పదనాన్ని ప్రశ్నించటం లేదు. నిజంగా మీరు గొప్పవాళ్ళే, కానీ మేం కూడా మాకు చేతనైన పనిని చేస్తున్నాం కదా!. మీ కన్నా చిన్నవాళ్లను ఎగతాళి చేయడం తప్పు. అందునా వైకల్యం ఉన్న వారిని చూసి నవ్వడం ఇంకా తప్పు' అన్నాయి గుండిలాన్ని ముక్తకంఠంతో.

'చాలు చాలు! అసలు మేమెక్కడ? మీరెక్కడ? చింత గింజంతా ఆకారంలో ఉంది



మమ్మల్ని నిలదీస్తున్నారే! చింతగింజల్ని విసిరి బయట పారేసినట్లు మీరు అంతే! పొండి! పొండి!' అంటూ ఈసడించుకున్నాయి చొక్కాలన్నీ.

పారేయబడ్డ గుండి మాత్రం ఏడుస్తూ అలాగే మూలాన ఉండిపోయింది. ఆ రాత్రంతా అది ఏమి తినకుండా ఏడుస్తూనే ఉన్నది. ఉదయాన చెత్తతో పాటు గుండి కూడా చెత్తకుప్పలోకి వెళ్లిపోయింది. చెత్తను తీసుకెళ్ళే కుర్రాడు చెత్తలో నుంచి ఎర్రగా మెరుస్తున్న గుండీని చూసి జేబులో వేసుకున్నాడు.

ఇంటికి వెళ్ళాక గుండీని బయటకు తీసి పరీక్షగా చూశాడు. దానికి నాలుగు రంధ్రాలూ కలిసిపోయి ఉండటం గమనించాడు. వెంటనే అతనికో ఐడియా వచ్చింది. మొన్న చెత్తలో దొరికిన 'ఫెవిక్విక్' ట్యూబు తెచ్చి గుండి మధ్య ఖాళీని మూసేశాడు. అది గట్టిపడేలోపలే చిన్న పుల్లతో నాలుగు రంధ్రాలు చేశాడు. ఎండలో ఆరబెట్టి అతని పనిలోకి వెళ్లిపోయాడు.

సాయంత్రం ఇంటికి రాగానే గుండీని తీసి చూశాడు. అన్నీ గుండిలలాగే నెలుగు రంధ్రాలతో చక్కగా అందంగా ఉంది. తనచొక్కాల్లో ఒకదానికి గుండి ఊడిపోయిందని గుర్తొచ్చి ఈ గున్నిని దానికి కుట్టుకున్నాడు. తెల్లారి ఆ చొక్కా తొడుక్కునే పనిలోకి వెళ్ళాడు ఆ పిల్లవాడు. గుండికి కలిగిన ఆనందం చెప్పనలవి కాదు. దర్జీ దుకాణం ముందు నుంచి వెళ్తుండగా గుండి తలెత్తుకుని తన స్నేహితుల వంక చూసింది. ఆ గుండీలు కూడా దీన్ని చూసి సంతోషించాయి.

పారేయబడ్డ గుండి సంతోషంగా బాలుడి గుండెలపై కెక్కి తిరుగుతూ ఉండగా ఆ దర్జీ దుకాణంలో ఒకానొక దృశ్యం కళ్ళబడింది. తనను ఎగతాళి చేసిన పసుపు రంగు చొక్కా పాత గుద్దాలతో పాటు ఒక మూలాన పది ఉ ఒడటం గమనించింది. అంతేకాదు అది బాధపడుతున్నట్లు కూడా గుర్తించింది. ఏమైందని తన నేస్తాలను అడిగింది. ఆ చొక్కకున్న గుండీలు ఊడిపోవడంతో వేసుకోవడానికి పనికిరాదని మూల పదేశారట.

ఆ తర్వాత చెత్తతోపాటు చెత్తకుప్పను చేరింది. చెత్తకుప్పలోని కంపు భరించలేక చొక్కా ఏడవసాగింది. చెత్త కుర్రాడు గుండీని తెచ్చినట్లే చొక్కను కూడా ఇంటికి తీసుకువచ్చాడు. క్రుంగి కృశించి ఉన్న చొక్కాను గుండి ఓదార్చింది. కష్టాలు వచ్చినప్పుడే ధైర్యంగా నిలబడాలంటూ వెన్నుతట్టింది.

అప్పుడు కొక్క ఏడుస్తూ 'నేను నీ గొప్పదనాన్నిగుర్తించనే లేదు. గుండీలు నన్ను అంటిపెట్టుకుని ఉన్నపుడే మనిషి మాకు విలువిచ్చాడు. గుండిల్లేని చొక్కని విసిరిపారేశారు పనికిరావంటూ! మీరు లేకపోయిన నాకు విలువేలేదని అర్థమైంది. ఆరోజు మిమ్మల్నలా అవమానించినందుకు నాకు తగిన శాస్తే జరిగింది' అంటూ ఆవేదన చెందింది.

'ఏదో అప్పుడు తెలియక మాట్లాడావులే! ఇప్పుడు ధైర్యంగా ఉండు. నా ఆరోగ్యం కూడా బాగైపోయి నేను అందరిలా పనిచేయగలుగుతున్నాను. పుట్టుకతో వైకల్యం ఉన్న నేనే ఈ బాలుడి దయవల్ల మామూలైపోయాను. నీకేంటి? నీ సమస్య చాలా చిన్నది. నా మిత్రులకు చెప్తాలే. నా మిత్ర గుండిలన్ని నీ శరీరానికి అతుక్కుంటాయి. నీకు పూర్వ వైభవం వస్తుంది' అంటూ గుండీ ధైర్యం చెప్పింది.

పసుపు రంగు చొక్కా చాలా సంతోషపడింది. తాను ఎంత గేలిచేసినా మనసులో పెట్టుకోకుండా నాకు సహాయం చేస్తుంది రోజు. చాలా మంచిది ఈ గుండి! అని మనస్ఫూర్తిగా మనసులో మెచ్చుకుంది. చెత్తకుర్రాడు పసుపురంగు చొక్కకు గుండీలు కుట్టి నిండుదనాన్ని తెచ్చాడు. పసుపురంగు చొక్కా %--% పారేయబడ్డ గుండీ ఇద్దరూ సంతోషంగా ఉన్నారు.

– డా.. కందేపి రాణీప్రసాద్

## పరిగిలో మంత్రి సబితకు నిరసన సెగ

### మంత్రిపర్యటను అడ్డుకునేందుకు బిజెపి యత్నం

వికారాబాద్,జూన్18: పరిగిలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి నిరసన సెగ తగిలింది. బహార్ పేట చౌరస్తాలో మంత్రి కాన్వాయ్ ను బీజేపీ కార్యకర్తలు అడ్డుకున్నారు. దీంతో ఆందోళనకారులను అడ్డుకుని.. అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. బాసర ఐఐటీ విద్యార్థుల పట్ల మంత్రి సబిత మాట్లాడిన తీరుపై మండిపడ్డారు. పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యాన్ని నిరసిస్తూ బీజేపీ కార్యకర్తలు నిరసన తెలియజేశారు. ఇటు పరిగి మార్కెట్ యార్డులో కూడా మంత్రి సబితా ఇంద్రారెడ్డికి చేదు అనుభవం ఎదురైంది. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కార్యాలయం ప్రారంభోత్సవానికి వెళ్లిన మంత్రిని మహిళలు అడ్డుకున్నారు. పేరుకే మిషన్ భగీరథ, నీళ్లు మాత్రం రావడం లేదంటూ నిలదీసింది ఓ మహిళ. పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో భాగంగా పరిగిలో పర్యటించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డికి అడుగడుగునా నిరసనలు ఎదురయ్యాయి. మొన్న మంత్రి హరీష్ రావు, నిన్న ఎమ్మెల్యే మహేష్ రెడ్డి, ఈరోజు మంత్రి సబితకు వరుసగా నిరసన సెగలు తగిలాయి.

# జగమెరిగిన మిమిక్రీ కళాకారుడు వేణుమాధవ్

## జూన్ 19... నేరెళ్ల వేణుమాధవ్ వర్ధంతి

భారత దేశంలో మిమిక్రీ కళకు ఆయన ఆద్యుడు. ఎంతో మంది ప్రముఖుల వందలాదిగా గొంతులను సునాయాసంగా, యథాతథంగా అనుకరించేవారు. భారత్‌లో అనుకరించి, నవ్వించే కళగా మాత్రమే ఉన్న మిమిక్రీని ఐక్య రాజ్య సమితి ప్రధాన కార్యాలయంలో ప్రదర్శించే స్థాయికి తీసుకెళ్లిన గొప్ప కళాకారుడు. రాష్ట్రపతులు, ప్రధానుల నుండి సామాన్యుల వరకూ దేశంలో ఆయన అపూర్వ, అపురూప కళను అభినందించని వారుండ రంటే అతిశయోక్తి కాదు. ఇప్పుడు గుర్తు పట్టారనుకుంటా. ఆయనే వందలాది గొంతుకల వేణు మాధవుడు.

ధ్వన్యనుకరణ సామ్రాట్ అనే బిరుదును పొందిన, తెలంగాణ గర్వించ దగ్గ ప్రపంచ ప్రఖ్యాత మిమిక్రీ కళాకారుడు నేరెళ్ళ వేణుమాధవ్ ( డిసెంబరు 28, 1932 – జూన్ 19, 2018 ) చిన్నప్పుడు ఉర్దూ మాధ్యమంలో చదువుకున్నారు. అయినా ఆయన అమెరికా, బ్రిటన్ ఇంగ్లీష్ ఉచ్చారణలతో కూడా గొప్ప ప్రదర్శనలు ఇచ్చారు. ఆయన సొంతంగా ఈ కళను సాధన చేశారు. స్వీయ పరిశీలన, స్వయం అధ్యయనంతో తనను తాను మెరుగు పరచు కుంటూ అత్యున్నత స్థాయిని అందుకున్న ప్రతిభాశాలి.

చిన్నతనంలో చిలకమర్తి లక్ష్మీ నరసింహం రాసిన ప్రహసనాల్లో నటించి తన ప్రతిభను చాటుకున్నా అప్పటి ప్రముఖ నటులు చిత్తూరు నాగయ్య, వేమూరు గగ్గయ్య, మాధవపెద్ది వెంకట్రామయ్య తదితరుల సినిమాల ప్రభావంతో మిమిక్రీ కళపై మొగ్గు చూపారు. 1947 నుంచి ఈయన మిమిక్రీ ప్రదర్శనలు ఇవ్వడం ప్రారంభించారు. తెలుగు లోనే కాక ఇతర భాషల్లో కూడా ప్రదర్శనలు ఇచ్చారు. ఐక్యరాజ్య సమితిలో కూడా ప్రదర్శన ఇచ్చారు. 1953 లో ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించారు. కేంద్ర ప్రభుత్వం ఆయనకు పద్మశ్రీ పురస్కారాన్నిచ్చి గౌరవించింది..కవిసామ్రాట్ విశ్వనాథ సత్య నారాయణ, జ్ఞాన పీఠ అవార్డు గ్రహీత సినారె మొదలైన ప్రముఖులు తమ రచనలను ఆయనకు అంకిత మివ్వడం ఆయన గొప్ప తనాన్ని స్పష్టం చేస్తుంది. ఆంధ్ర విశ్వ విద్యాలయం నుంచి కళా ప్రపూర్ణ, జె. ఎన్. టి. యు, కాకతీయ విశ్వ విద్యాలయాల నుంచి గౌరవ డాక్టరేట్లు అందుకున్నారు. తిరుపతిలో ఆయనకు గజారోహణం, పౌర సన్మానం జరిగాయి. ఆయన స్వయంగా నేరెళ్ళ వేణుమాధవ్ సాంస్కృతిక సంస్థను స్థాపించి ప్రతి యేటా ఒక కళాకారుడిని సన్మానించారు. హనుమ కొండలో ఆయన పేరు మీదుగా డా. నేరెళ్ళ వేణుమాధవ్ కళా ప్రాంగణం నిర్మించారు. నేరెళ్ళ వేణుమాధవ్ వరంగల్ పట్టణం లోని మట్టెవాడలో శ్రీహరి, శ్రీలక్ష్మి దంపతులకు 1932 డిసెంబరు 28న జన్మించారు.

పండితుడైన తండ్రి, వరంగల్ పట్టణానికి వచ్చే ప్రముఖులందరికీ తన ఇంట్లోనే ఆతిథ్యం ఇస్తుండగా, అలా వచ్చిన వారిలో చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి, వావిలికొలను సుబ్బారావు, వడ్డాది సుబ్బా రాయుడు, రాయప్రోలు సుబ్బారావు, శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి, కాశీ కృష్ణాచార్యులు, యర్రమిల్లి జగ్గన్న శాస్త్రి వంటి గొప్పవారి సాహితీ గోష్ఠుల ప్రభావం వేణుమాధవ్ మీద పడింది. సినిమాలంటే ఎంతో ఇష్టం. చిత్తూరు నాగయ్య నటించిన గృహలక్ష్మి, వందేమాతరం, దేవత, స్వర్గసీమ, పోతన, వేమన సినిమాలు చూసి, నాగయ్య కూడా ధ్వన్యనుకరణ చేయగలవారు కావడంతో ఆయన పై అభిమానంతో కేవలం స్వయం పరిశీలనతోనే ఆ రంగంలో ప్రవేశించారు. అలాగే వేమూరి గగ్గయ్య, మాధవపెద్ది వెంకట్రామయ్య నటించిన సినిమాలు చూసి, ఇంటికి రాగానే ఆ సినిమాల్లోని పాటలను, పద్యాలను



యథాతథంగా అనుకరించి చూపేవారు. అలా మొదలయ్యింది అయన మిమిక్రీ ప్రస్థానం.

1950 లో మెట్రిక్యులేషన్, 1952 లో వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజీలో చేరారు. నాటి ప్రిన్సిపాల్ బారు వెంకట రామనర్సు, ఇతర లెక్చరర్లు వారించినా వినకుండా, గుడ్ కాండక్టు కింద వేణుమాధవ్ కు ఆ రోజుల్లో అరవై రూపాయల స్కాలర్ షిప్ ( బర్సరీ ) మంజూరు చేశారు. ఆ డబ్బుతో పలు ఇంగ్లీషు సినిమాల్ని చూసి వాటిల్లోని ఆర్టిస్టుల గొంతులు, ముఖ్యమైన సన్నివేషాలు బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ నోట్స్ తో సహా వినిపిస్తే, రామనర్సు పరమానంద భరితులై "యూ విల్ బికం ఎ గ్రేట్ ఆర్టిస్ట్ ఇన్ ద వరల్డ్" అని, అయితే నీవు నా రెండవ కుమారుడవు అని మనసారా ఆశీర్వదించారు. ఆ దీవెనలే ఆయనను 'విశ్వ విఖ్యాత ధ్వన్యనుకరణ సామ్రాట్' గా ఎదిగేలా చేసాయి. 1953 లో ప్రభుత్వ పాఠశాల (జి సి ఎస్ స్కూలు హనుమకొండ) లో ఉపాధ్యాయులుగా ప్రవేశించి, ధర్మ సాగరం, హనుమకొండ లోని ప్రాక్టీసింగ్ స్కూలు, మట్వాడ ఉన్నత పాఠశాల, జనగామ, శంభునిపేట పాఠశాలల్లో పని చేశారు. అనంతర కాలంలో ప్రైవేటుగా బీ.ఏ. బీ. కాం పాసయ్యారు. తొలి ప్రదర్శన 1947 లో ఇచ్చారు. మలి ప్రదర్శన 1953 లో రాజమండ్రిలో జరిగిన థియేటర్స్ ఫెడరేషన్ కాన్ఫరెన్స్ లో బలరాజ సహానీ అధ్యక్షతన, గరికపాటి రాజారావు, దాడి గోవింద రాజులు, స్థానం నరసింహారావు, చాగంటి సన్యాసి రాజు తదితర ప్రముఖుల సమక్షంలో ఇచ్చారు.

ఆయన ప్రదర్శనలు చూసిన పలువురు రాజకీయ ప్రముఖుల్లో దివంగత రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్, దివంగత ప్రధానులు ఇందిరా గాంధీ, పీవీ నరసింహారావు లాంటి ఎంతోమంది ఉన్నారు. ఆస్ట్రేలియా, ఫిజీ దీవులు –1965, సింగపూర్, మలేషియా – 1968, పశ్చిమ జర్మనీ, ఇంగ్లండ్, ఫ్రాన్స్, అమెరికా, కెనెడా, లెబనాన్ – 1971, ఐక్యరాజ్య సమితిలో ప్రదర్శన – 1971, సింగపూర్,మలేషియా – 1975, అమెరికా, కెనెడా – 1976, దక్షిణాఫ్రికా, మారిషస్, సీషెల్స్ – 1976, సింగపూర్, మలేషియా – 1977, అమెరికా, కెనెడా – 1982, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ – 1987, మారిషస్ – 1990 తదితర దేశాలలో పర్యటించి ప్రదర్శనలు ఇచ్చారు.

వేణుమాధవ్ గారు నిర్వహించిన పదవుల్లో ఎం.ఎల్.సీ (1972–78), ఎఫ్.డీ.సీ డైరెక్టర్ (1976–77), సంగీత నాటక అకాడమీ సభ్యుడు (1974–78), సౌత్ జోన్ కల్చరల్ కమిటీ, తంజావూరు సభ్యుడు, దూరదర్శన్ ప్రోగ్రాం అడ్వయిజరీ కమిటీ సభ్యుడు (1993–94), టెలికాం అడ్వయిజరీ కమిటీ సభ్యుడు (1993–96), రైల్వే జోనల్ యూజర్స్ కమిటీ సభ్యుడు (1993–96), ఎ.పి.లెజిస్లేటివ్ లైబ్రరీ కమిటీ సభ్యుడు (1972–75), రవీంద్ర భారతి కమిటీ సభ్యుడు (1974–78), ప్రభుత్వ అకాడమిక్ రివ్యూ కమిటీ సభ్యుడు (1975–76) తదితర పదవులు నిర్వహించారు.

ధ్వన్యనుకరణ సామ్రాట్, మిమిక్రీ సామ్రాట్, చుపే రుస్తుం ధ్వన్యను కరణ చక్రవర్తి, కళా సరస్వతి, స్వర్ కే రాజా, ధ్వన్యను కరణ ప్రవీణ, ధ్వన్యను కరణ కళానిధి, మిమిక్రీ రత్న, విశ్వ విఖ్యాత ధ్వన్యను కరణ సార్వభౌమ, మున్నగు బిరుదులు వరించాయి. 1977 ఆంధ్రా విశ్వ విద్యాలయం నుండి కళా ప్రపూర్ణ బిరుదు, 1982 రాజాలక్ష్మి ఫౌండేషన్ అవార్డు, 1987 జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజీ విశ్వ విద్యాలయం, 1992 కాకతీయ విశ్వ విద్యాలయం నుండి గౌరవ డాక్టరేటు...1997 కనకాభిషేకం, 1998 ఎన్టీఆర్ ఆత్మ గౌరవ పురస్కారం, 2001 పద్మశ్రీ, 2005 తెలుగు విశ్వ విద్యాలయం నుండి సాంస్కృతిక రంగంలో విశిష్ట పురస్కారం, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ పురస్కారాలు – 2018లో భాగంగా జూన్ 2న తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా పురస్కారం అందజేయ బడింది. తిరుపతి పట్టణంలో గజారోహణం, పౌర సన్మానం జరిగాయి.

పద్మశ్రీ నేరెళ్ల వేణుమాధవ్ 2018, జూన్ 19వ తేదీ తమ 85వ యేట కన్నుమూశారు. హనుమకొండ పట్టణంలో నిర్మింపబడ్డ 'డా.నేరెళ్ళ వేణుమాధవ్ గారి కళాప్రాంగణం ' సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలకు చక్కని వేదికగా ఉపయోగ పడుతున్నది. నేరెళ్ళ వేణుమాధవ్ కల్చరల్ ట్రస్ట్' ను స్థాపించి ప్రతియేటా తన పుట్టిన రోజైన డిసెంబర్ 28న ప్రముఖ కళాకారులను పదివేల రూపాయల పురస్కారంతో సత్కరిస్తున్నారు. 2017లో నేరెళ్ల వేణుమాధవ్ పేరుతో పోస్టల్ శాఖ ప్రత్యేక కవర్‌ను విడుదల చేసింది. ఆయన పుట్టిన రోజైన డిసెంబర్ 28వ తేదీని తెలుగు రాష్ట్రాల్లో 'మిమిక్రీ డే'గా జరుపు కుంటారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

## మహిళలు పుగరోగమిస్తేనే దేశాభివృద్ధి సాధ్యం

### మహిళల సంక్షేమం కోసం అన్ని రంగాల్లో విధానాలు

### గుజరాత్ పర్యటనలో ప్రధాని మోడీ

గాంధీనగర్,జూన్18: భారత్ అభివృద్ధి చెందాలంటే మహిళలకు సాధికారత కల్పించడం అవసరమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. గుజరాత్‌లో రూ.21 వేల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన.. మహిళల సంక్షేమం కోసం అన్ని రంగాల్లో విధానాలు రూపొందిస్తునట్లు తెలిపారు. ఖఓ ఒక్షఆఎ చిక్షఓఇఔ ఇఓఖక్షచిఇఖీఓఇఔ÷: డబుల్ ఇంజిన్ ప్రభుత్వం గడిచిన ఎనిమిదేళ్లలో మహిళలకు సాధికారత కల్పించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతదేశ అభివృద్ధికి మహిళల సాధికారత అత్యావశ్యకమని ఉద్ఘాటించారు. ఆర్మీ నుంచి గనుల దాకా.. అన్ని రంగాల్లో మహిళల సంక్షేమం కోసం విధానాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఇప్పుడు అన్ని మార్గాలు తెరిచే ఉన్నాయని అన్నారు. గుజరాత్ పర్యటనలో ఉన్న ఆయన వడోదరలో రూ.21వేల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గిరిజన మహిళలకు పోషకాహారం అందించే కార్యక్రమాన్ని సైతం ప్రారంభించారు. ఖఓ ఒక్షఆఎ చిక్షఓఇఔ ఇఓఖక్షచిఇఖీఓఇఔ÷అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తున్న మోదీ'21వ శతాబ్దంలో భారత్ అభివృద్ధి చెందాలంటే మహిళలకు సాధికారత కల్పించడం అవసరం. ఇందుకోసమే ప్రభుత్వం విధానాలు రూపొందించింది. మహిళలు తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకునేందుకు అన్ని అడ్డంకులను తొలగించింది' అని మోదీ వివరించారు.

# ఆర్మీని ప్రైవేట్ పరం చేసే కుట్ర

## యువతకు ఉద్యోగాలను దూరం చేసే యత్నాలు

## అగ్నిపథ్ పథకంపై మండిపడ్డ మంత్రి హరీష్

## దేశవ్యాప్త ఆందోళనలకు మోడీయే బాధ్యత

## మోడీ తుగ్లక్ విధానాలపై టిఆర్ఎస్ పోరు

## ఎమ్మెల్యే బాల్క సుమన్ హెచ్చరిక

నిజామాబాద్,జనవరి16: అగ్నిపథ్ పథకంపై కేంద్రం వైఖరిని వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావు తప్పుబట్టారు. కేంద్రం తీసుకున్న అసంబద్ధ నిర్ణయం కారణంగా దేశం అట్టుడుకుతోందని, బీజేపీ ప్రతి ప్రతి ఒక్కరి ఉసురుపోసుకుంటోందని హరీష్ రావు మండిపడ్డారు. మోడీ సర్కారు ఆర్మీ ఉద్యోగాలను సైతం యువతకు దూరం చేసే ప్రయత్నం చేస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. వేల్పూర్ మండలం మోతెలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడిన ఆయన. అగ్నిపథ్ స్కీం యువతకు అర్థం కాలేదని కేంద్రం అనడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. అగ్నిపథ్ పేరుతో కేంద్రం ఆర్మీని ప్రైవేటుపరం చేసి.. సైనిక ఉద్యోగాలను కాంట్రాక్టు జాబ్ లుగా మార్చే కుట్ర చేస్తోందని హరీష్ రావు ఆరోపించారు. కేంద్రాన్ని ప్రశ్నించేందుకు వెళ్లిన పిల్లలను కాల్చిచంపడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. సికింద్రాబాద్ లో విధ్వంసంవెనుక టీఆర్ఎస్ పార్టీ ఉందన్న బండి సంజయ్ ఆరోపణలపై హరీష్ స్పందించారు. సికింద్రాబాద్ లో దాడులు టీఆర్ఎస్ చేయిస్తే.. యూపీ, బీహార్ లో జరిగిన ఆందోళనల వెనుక యోగి, నితీష్ కుమార్ ఉన్నారా అని ప్రశ్నించారు. అగ్నిపథ్ వద్దన్న యువకులను కాల్చి చంపుతున్నారని మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆర్మీ ఉద్యోగాలకు కేంద్ర మంగళం పాడుతున్నదని ఆరోపించారు. నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలో రూ.37 కోట్ల వ్యయంతో చేపట్టిన వంద పడకల దవాఖాన నిర్మాణానికి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డితో కలిసి హరీశ్ రావు శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి హరీశ్ మాట్లాడుతూ.. ఆర్మీని ప్రైవేట్‌పరం చేసే కుట్ర జరుగుతు న్నదని ఆరోపించారు. కేంద్రం నిర్ణయంతో దేశంలో అగ్ని రాజుకుందని చెప్పారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ దాడుల వెనక ఇక్కడ టీఆర్ఎస్ హస్తం ఉంటే మరి ఉత్తరప్రదేశ్‌లో జరుగుతున్న అల్లర్ల వెనుక ఎవరున్నారని ప్రశ్నించారు. యువకుల బాధ కేంద్రానికి అర్థంకావడం లేదని విమర్శించారు. బీజేపీ నేతలు బండి సంజయ్, డీకే అరుణ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. బీజేపీ మాటలు తీయగా, చేతలు చేదుగా ఉన్నాయన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఆ పార్టీ ప్రజావ్యతిరేక నిర్ణయాలతో ప్రతి ఒక్కరి ఉసురు పోసుకుంటున్నదని చెప్పారు.అగ్నిపథ్‌కు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా జరుగుతున్న నిరసనలకు పూర్తి బాధ్యత మోదీ సర్కారే వహించాలని ప్రభుత్వ విప్ బాల్క సుమన్ డిమాండ్ చేశారు. మోదీ తుగ్లక్ విధానాలపై దేశం గళమెత్తాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మోదీ ఫాసిస్ట్ విధానాలపై టీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆర్మీలో చేరడాన్ని యువత దైవకార్యంగా భావిస్తుంది. కానీ యువతను మోదీ విస్మరించడం బాధ్యతరాహిత్యమని మండిపడ్డారు. ఇప్పటికైనా మోదీ ఈ పథకాన్ని పున:సమీక్షించు కోవాలని డిమాండ్ చేశారు. మోదీ అనాలోచిత నిర్ణయాల వల్ల అన్ని వర్గాల ప్రజలు రోడ్లపైకి వస్తున్నారని పేర్కొన్నారు. మోదీ అదానీ సేవలో తరిస్తూ.. దేశ ప్రజలను మరిచిపోతున్నారని విమర్శించారు. తెలంగాణలో జరిగిన హింసకు టీఆర్ఎస్ బాధ్యత వహించాలని బండి సంజయ్, కిషన్ రెడ్డి వ్యాఖ్యానించడం దుర్మార్గమని చెప్పారు. మోదీ తూటాలకే తెలంగాణ బిడ్డలు బలయ్యారని బాల్క సుమన్ పేర్కొన్నారు. మోదీ తూటాలకు బలైన రాకేశ్ కుటుంబానికి టీఆర్ఎస్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. బీజేపీకి శంకరగిరి మాన్యాలు తప్పవన్నారు. తెలంగాణ బిడ్డల రక్తం కళ్లజూసిన వారెవ్వరూ బాగుపడలేదని ఆయన స్పష్టం చేశారు. కశ్మీర్ నుంచి కన్యకుమారి దాకా ప్రజలందరూ బీజేపీపై తిరుగుబాటు చేయాలని కోరారు. ఆర్మీ నియామక ప్రక్రియను తక్షణమే చేపట్టాలని బాల్క సుమన్ డిమాండ్ చేశారు.

# అప్పుల కోసం బెదరిస్తే కఠిన దండన

## బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు ఆర్‌బిఐ హెచ్చరిక

## ఫోన్లలో బెదరింపులకు మూల్యం తప్పదన్న గవర్నర్



న్యూఢిల్లీ,జనవరి16: అప్పులు వసూలు చేయడానికి కొన్ని బ్యాంకులు,ఆర్థిక సంస్థలు వేధించడం, బెదిరించడం వంటి పద్ధతులను వాడటంపై ఆర్‌బీఐ తీవ్రంగా స్పందించింది. కస్టమర్లను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని రిజర్వ్ బ్యాంక్ గవర్నర్? శక్తికాంత దాస్? స్పష్టం చేశారు. ఎప్పుడుపడితే అప్పుడు ఫోన్? చేసి అప్పు కట్టాలని అడగడం, బూతులు మాట్లాడటం వంటి పద్ధతులను సహించబోమని అన్నారు. ఇలాంటి వాటిని అడ్డుకోవడానికి అన్ని చర్యలూ తీసుకుంటున్నామని చెప్పారు. అర్ధరాత్రి కూడా ఫోన్ చేసి అప్పుకట్టాలని అడుగుతున్నారంటూ లోన్ రికవరీ ఏజెంట్లపై కంప్లెంట్లు అందుతున్నాయి. బూతులు మాట్లాడుతున్నారని సమాచారం వస్తోంది. ఇలాంటివి ఆమోదనీయం కాదు. ్గ÷నాన్షియల్? సంస్థలు ఇందుకు బాధ్యత వహించాల్సి ఉంటుంది. రెగ్యులేటెడ్ సంస్థలపై అయితే నేరుగా మేం చర్యలు తీసుకుంటాం. అన్ రిజిస్టర్ సంస్థలపై పోలీసులు, ఇతర ఏజెన్సీలు చర్యలు తీసుకుంటాయని ఆయన అన్నారు. లోన్ రికవరీ ఏజెంట్ల వేధింపులు భరించలేక కొందరు ఆత్మహత్యలు చేసుకున్న వార్తలు వచ్చిన నేపథ్యంలో ఆయన ఈ కామెంట్లు చేశారు. కస్టమర్లను ఇలాంటి సమస్యల నుంచి రక్షించడానికి ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేసింది. వేధింపులను అడ్డుకోవడానికి ఇది సిఫార్సులు చేయనుంది. డిజిటల్ ్గ÷నాన్షియల్ ప్రొడక్టులు, డిస్ట్రిబ్యూషన్?పైనా ఫోకస్? చేస్తుంది. డిజిటల్ లెండింగ్‌పై డిస్కషన్ పేపర్‌ను విడుదల చేయనుంది. టెక్నాలజీ, డిజిటల్? సర్వీసుల వాడకం ఎక్కువై సైబర్? నేరాలు పెరగడంతో ఈ నిర్ణయం తీసుకుంది. ఈ విషయమై ఆర్‌బీఐ వర్కింగ్ గ్రూప్ కొన్ని సిఫార్సులు చేసిందని, అవి పరిశీలనలో ఉన్నాయని శక్తికాంత దాస్? తెలిపారు. ఇల్లీగల్‌గా అప్పులు ఇస్తున్న 600 యాప్స్‌ను కూడా గుర్తించిందని, వీటిపై సంబంధిత ఏజెన్సీలు చర్యలు తీసుకుంటాయని వివరించారు. ఇట్లాంటి యాప్స్? నుంచి అప్పులు తీసుకునేముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలని సూచించారు.

## సికింద్రాబాద్ అల్లర్లకు టీఆర్ఎస్, కాంగ్రెస్ కారణం

### విద్యార్థుల ముసుగులో అల్లర్లను రెచ్చగొట్టారు
### బీజెపి నేత డికె అరుణ ఆరోపణ

నిజామాబాద్,జూన్18: సికింద్రాబాద్ అల్లర్లకు టీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులే కారణమని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ఆరోపించారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పార్టీ జాతీయ సన్నాహక సమావేశంలో ఎంపీ అర్వింద్ తో కలిసి డీకే అరుణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... టీఆర్ఎస్, కాంగ్రెస్ ఏకమై యువతను రెచ్చగొట్టారన్నారు. విద్యార్థుల ముసుగులో టీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఆందోళన దారి విధ్వంసానికి కారణమయ్యారని మండిపడ్డారు. అగ్నిపథ్ స్కీంలో ఏమైనా లోపాలుంటే సలహాలు ఇవ్వాల్సిందిపోయి... యువతలో లేనిపోని అపోహలు సృష్టించారని ధ్వజమెత్తారు. చాలా దేశాల్లో అగ్నిపథ్ లాంటి పథకాలున్నాయని, అందుకే మన దేశంలో పథకాన్ని తీసుకొస్తే ప్రతి పక్షాలు యువతను తప్పుదోవ పట్టిస్తున్నాయన్ని ్గ÷ర్ అయ్యారు.
నాలుగేళ్ల తర్వాత 25 శాతం మందిని తీసుకొని... మిగతావారిని విద్య, వ్యాపార, ఇతర రంగాల్లో సెటిల్ కావడానికి కేంద్రం ప్రోత్సహిస్తుందని ఆమె తెలిపారు. స్కీంను సరిగ్గా అర్థం చేసుకోలేక కేసీఆర్ ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. మోడీ ప్రతిష్ట పెరుగుతోంటే చూడలేకే కేసీఆర్ ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రత్యేక రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం మాత్రమే బంగారుమయం అయిందని, రాష్ట్రం అప్పులపాలయిందని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని, వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్ ఓడిపోవడం ఖాయమన్నారు. అందుకే విధ్వంసకారుడు పీకేను తెచ్చుకున్నారని చెప్పారు.

# కేంద్ర అనాలోచిత నిర్ణయాలతో దేశం అట్టుడుకుతోంది

మొదటిపేజీ తరువాయి..

పనులు కేసీఆర్ నాయకత్వంలో పరిష్కారం అయ్యాయని కేటీఆర్ పేర్కొన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తన అనాలోచిత నిర్ణయాలతో దేశాన్ని రావణకాష్టంగా మార్చారని రాష్ట్ర మంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు. బీజేపీ నాయకులు మాట్లాడితే విషం చిమ్ముతున్నారు.. అర్థవంతమైన మాటలు మాట్లాడటం లేదని మండిపడ్డారు. హిందూ ముస్లిం మాటలు మాట్లాడి ప్రజలను రెచ్చగొడు తున్నారు. కులపిచ్చోడు, మత పిచ్చోడు మనకొద్దు.. మనకు చరిత్ర మాత్రమే మిగిలింది. భవిష్యత్ సున్నా. ఆ పార్టీ గెలిచే పరిస్థితి లేదు. దేశంలో కాంగ్రెస్ పార్టీకి పరాభవాలు ఎదురవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ఉద్ధరించే పరిస్థితి లేదు. కాంగ్రెస్ పార్టీకి కులపిచ్చి ఉందని కేటీఆర్ స్పష్టం చేశారు. మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ ఎంపి రాములు తదితరనేతలు పాల్గొన్నారు. కేంద్రం అనాలోచిత నిర్ణయాలు తీసుకుంటోందని, బీజేపీ నేతలు దేశాన్ని రావణకాష్టంలాగా మార్చారని మంత్రి కెటిఆర్ మండిపడ్డారు. అగ్నిపథ్‌పై ఆందోళన కొనసాగుతున్న



కావాల్సింది సంక్షేమం, అభివృద్ధి. అభాగ్యులకు ఆసరాగా నిలిచే ప్రభుత్వం మనకు కావాలి. తెలంగాణ ప్రాంతం సుభిక్షంగా ఉంది. ఎవరెన్ని కారుకూతలు కూసినా పట్టించుకోవద్దు అని కేటీఆర్ సూచించారు. వచ్చే నెలలో కొత్త పెన్షన్లు.. త్వరలోనే కొత్త రేషన్ కార్డులు ఇస్తామన్నారు. ఎనిమిది ఏండ్లలోనే ఎన్నో అభివృద్ధి పనులు చేసి చూపించామని కేటీఆర్ తెలిపారు. రూ. 200 ఉన్న పెన్షన్‌ను పది రెట్లు పెంచి రూ. 2016 ఇస్తున్నామని తెలిపారు. 2014కు ముందు కేవలం 29 లక్షల పెన్షన్లు మాత్రమే ఉండే.. ఇప్పుడు ఆ సంఖ్య 40 లక్షలకు చేరిందన్నారు. గత ప్రభుత్వం పెన్షన్ల కోసం రూ. 800 కోట్లు ఖర్చు పెడితే.. ఇవాళ తెలంగాణ ప్రభుత్వం రూ. 10 వేల కోట్లు ఖర్చు పెడుతున్నదని చెప్పారు. కరోనాతో పాటు ఇతర సమస్యల కారణంగా గత మూడేండ్లుగా కొత్త పెన్షన్లు రాలేదు. వారందరికీ జులై, ఆగస్టు నెలలో కొత్త పెన్షన్లు ఇవ్వబోతున్నామని స్పష్టం చేశారు. రేషన్ కార్డులు లేని వారికి త్వరలోనే కొత్త రేషన్ కార్డులు ఇస్తామని కేటీఆర్ ప్రకటించారు.కొల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గోపాల్ దిన్నె రిజర్వాయర్ ద్వారా 25 వేల ఎకరాలకు నీరు ఇవ్వబోతున్నామని కేటీఆర్ తెలిపారు. బాచారం హై లెవల్ కాలువను మంజూరు చేయించే ప్రయత్నం చేస్తామన్నారు. సోమశిల మీద బ్రిడ్జి కావాలని ఎమ్మెల్యే మొండిపట్టు పట్టి సాధించారు. ఆంధ్రాకు, తెలంగాణకు మధ్య కొల్లాపూర్ జంక్షన్‌గా మారిపోయే అవకాశం ఉంది. మామిడి మార్కెట్‌ను కూడా నియోజకవర్గానికి తీసుకొచ్చామన్నారు. ఆహార శుద్ధి పరిశ్రమలను తేవాలని ఎమ్మెల్యే కోరారు. భూమిని కేటాయిస్తే తప్పకుండా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను తీసుకొస్తామన్నారు. సోమశిలలో 35 కాటేజీలు నిర్మించాం. అమరగిరిలో కూడా ఎకో టూరిజం ప్రాజెక్టును అభివృద్ధి చేస్తామన్నారు. ఉద్యానవన పాలిటెక్నిక్ కాలేజీ ఏర్పాటు చేయించే ప్రయత్నం చేస్తామన్నారు. 98 జీవోను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. అభివృద్ధే కులంగా, సంక్షేమమే మతంగా, జనహితమే అభిమతంగా టీఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు పోతుందని కేటీఆర్ స్పష్టం చేశారు. 8 ఏండ్లలో ఏ రాష్ట్రంతోనూ ఎలాంటి పంచాయితీలు పెట్టుకోలేదు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పని చేసుకుంటూ ముందుకు పోతున్నామని పేర్కొన్నారు. కొన్ని పార్టీలు మాత్రం ఒకటే లక్ష్యం పెట్టుకున్నాయి. కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ఒక్క ఛాన్స్ ఇవ్వాలని అంటుండు. రైతుల బతుకులు మారుస్తానని అంటున్నాడు. ఆ పార్టీకి ఎన్నో చాన్సులు ఇచ్చాం. 50 ఏండ్ల పాటు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉన్నది. నెహ్రూ నుంచి మొదలు పెడితే రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ దాకా ఈ దేశాన్ని ఏలారు. అయినా అభివృద్ధి జరగలేదు. తెలంగాణను నాశనం చేసింది కాంగ్రెస్ పార్టీనే అని ధ్వజమెత్తారు. వారి పోకడ చూస్తుంటే హంతకులే సంతాపం తెలిపినట్లు ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి కాలం చెల్లింది. వారికి నేపథ్యంలో కేంద్రంలోని బీజేపీ సర్కార్‌పై ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. శనివారం మహబూబ్‌నగర్‌లోని కొల్లాపూర్‌లో బహిరంగ సభలో కేటీఆర్ మాట్లాడుతూ.. దేశంలో గ్యాస్ సిలిండర్ ధర రూ. 400 నుంచి రూ. 1000 దాటింది. నల్లధనం తెస్తానన్న ప్రధాని నరేంద్ర మోదీ.. నేడు తెల్లముఖం వేశారు. తంబాకు తినడం తప్ప బండి సంజయ్‌కు ఏమీ తెలియదు. కాంగ్రెస్ పార్టీకి ఇక కాలం చెల్లింది. కాంగ్రెస్‌కు చరిత్రే మిగిలింది. రాహుల్ గాంధీని గంటల తరబడి ఈడీ ఆఫీసులో కూర్చోబెట్టినా అడిగేవారు లేరు. ఒక్క ఛాన్స్ అని రాహుల్ గాంధీ అడుగుతున్నారు. దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఇప్పటికే 50 ఏళ్లు అధికారం ఇచ్చారు. అన్నేళ్లు ఏమీ చేయలేని వాళ్లు ఇప్పుడేం చేస్తారని ప్రశ్నించారు. భారత ఆర్మీని ప్రైవేటు పరం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఆర్మీ ఉద్యోగాలకు కేంద్రం మంగళం పాడుతోందన్నారు. ఆర్మీలో కాంట్రాక్ట్ ఉద్యోగాలు క్రియేట్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణలో దాడులకు టీఆర్ఎస్ హస్తం ఉంటే.. మరి యూపీలో దాడుల వెనుక ఎవరి హస్తం ఉందని ప్రశ్నించారు. బండి సంజయ్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయంతో అగ్గి అంటుకుందన్నారు. త్వరలోనే కొల్లాపూర్ మామిడి మార్కెట్ కూడా ఏర్పాటు చేస్తామని మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. అలాగే వ్యవసాయ, ఉద్యాన విద్య కోసం పాలిటెక్నిక్ కాలేజీ ఏర్పాటుకు కృషి చేస్తామని మంత్రి నిరంజన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఐటీ మంత్రి కేటీఆర్ చొరవతో కేంద్ర ప్రభుత్వం ఈర్ష్య పడేలా రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటవుతున్నాయని, 19 వేల పరిశ్రమలకు క్లియరెన్స్ ఇచ్చి 16 లక్షల మందికి ప్రత్యక్షంగా ఉపాధి కల్పించామని మంత్రి నిరంజన్ రెడ్డి వెల్లడించారు. మంత్రి కేటీఆర్ వయసులో చిన్నవాడైనా దక్షతలో అందరికంటే మిన్న అని మంత్రి నిరంజన్ రెడ్డి ప్రశంసించారు. కొల్లాపూర్ లో జరిగిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో సహచర మంత్రులతో కలసి ఆయన పాల్గొన్నారు. కొల్లాపూర్ రాజా బంగ్లా ప్రాంగణంలో బహిరంగ సభ మంత్రి కేటీఆర్, మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఎంపీ రాములు , ఎమ్మెల్యేలు బాలరాజు, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీలు కసిరెడ్డి నారాయణ్ రెడ్డి, దామోదర్ రెడ్డి, డీసీసీబీ ఛైర్మన్ నిజాంపాష, నాగర్ కర్నూల్ జడ్పీ ఛైర్మన్ పద్మావతి, గద్వాల జడ్పీ ఛైర్మన్ సరిత, వనపర్తి జడ్పీ ఛైర్మన్ లోక్ నాథ్ రెడ్డి , మాజీ ఎంపీ మంద జగన్నాథం తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజకవర్గానికి సాగు నీరందించేందుకు జూరాల ఎడమ కాల్వ ద్వారా క్రిష్ణానది నీరందించే సింగోటం – గోపాల్ దిన్నె లింక్ కెనాల్ కు 150 కోట్లతో శంకుస్థాపన చేయటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. జిల్లాలో 2 లక్షల ఎకరాల పైబడి సాగవుతున్న నియోజకవర్గాల్లో కొల్లాపూర్ ఒకటని వెల్లడించారు.

# నేను కూడా రాష్ట్రపతి రేసులో లేను

## నా అవసరం కాశ్మీర్‌కు ఎంతగానో ఉంది

## మాజీ సిఎం ఫరూఖ్ అబ్దుల్లా వెల్లడి

న్యూఢిల్లీ,జూన్18: రాష్ట్రపతి ఎన్నికల కోసం అభ్యర్థి ఎంపిక కసరత్తులో ఉన్న విపక్షాలకు మరో ఝలక్ తగిలింది. నేషనల్ కాన్ఫరెన్స్ చీఫ్ ఫరూఖ్ అబ్దుల్లా(84) రాష్ట్రపతి ఎన్నికల రేసు నుంచి తప్పుకున్నారు. తాను వైదొలుగుతుండడంపై శనివారం మధ్యాహ్నం స్వయంగా ఆయన ప్రకటించడం విశేషం. ఎన్సీపీ నేత శరద్ పవార్‌ను విపక్షాల ఉమ్మడి రాష్ట్రపతి అభ్యర్థిగా నిలబెట్టాలనుకున్న ప్రయత్నాలు ఫలించలేదు. ఈ నేపథ్యంలో.. ఇప్పుడు ప్రతిపక్షాలకు మరో షాక్ తగిలింది. జమ్ము కశ్మీర్ మాజీ సీఎం ఫరూఖ్ అబ్దుల్లా సైతం రేసు నుంచి తప్పుకున్నారు. జమ్ము కశ్మీర్ ఒక క్లిష్టమైన ఘట్టం గుండా వెళుతోంది. రాజకీయ పరిస్థితుల దృష్ట్యా.. నా సేవలు స్వరాష్ట్రానికి అవసరం అని భావిస్తున్నా. అందుకే రాష్ట్రపతి రేసు నుంచి మర్యాదపూర్వకంగా వైదొలుగుతున్నా అని తెలిపారు. జమ్ము రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. అలాగే దేశ సేవలో సానుకూల సహకారం అందించడానికి సిద్ధంగానే ఉన్నా అంటూ ఫరూఖ్ అబ్దుల్లా ప్రకటించారు. అంతేకాదు.. తన పేరును రాష్ట్రపతి ఎన్నికల కోసం విపక్షాల ఉమ్మడి ప్రతిపాదన చేసిన మమతా బెనర్జీకి, ఆ ప్రతిపాదనకు మద్దతు ఇచ్చిన విపక్షాలకు కృతజ్ఞతలు తెలియజేశారాయన. రేసు నుంచి వైదొలిగినా.. విపక్షాల ఉమ్మడి అభ్యర్థికి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే.. విపక్షాల ఉమ్మడి అభ్యర్థి కోసం జూన్ 15వ తేదీన మమతా బెనర్జీ నేతృత్వంలో విపక్షాలు సమావేశం అయ్యాయి. అయితే శరద్ పవార్ ఆసక్తి చూపించకపోవడంతో.. రేసులో ఫరూఖ్ అబ్దుల్లా, గోపాలకృష్ణ గాంధీ పేర్లను పరిశీలనలో ఉంచాయి. జూన్ 21న మరోసారి భేటీ అయ్యి.. రాష్ట్రపతి అభ్యర్థి ఎంపికపై ఓ ప్రకటన చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ తరుణంలో.. ఫరూఖ్ అబ్దుల్లా తప్పుకోవడంతో ఇక విపక్షాల జాబితాలో మిగిలింది గోపాలకృష్ణ గాంధీ పేరు మాత్రమే.



# 5వ తరగతిలో ప్రవేశాల ఎంట్రెన్స్ ఫలితాల విడుదల

మొదటిపేజీ తరువాయి..

మన గురుకులాలకు పేరు ప్రతిష్టలు ఉన్నాయని, వీటికి మరింత వన్నె తెచ్చేందుకు, బాలబాలికల తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేందుకు మనమందరం అంకితభావంతో ముందుకు సాగుదామని, విద్యార్థులు పోటీ ప్రపంచాన్ని తట్టుకుని నిలబడేలా, జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించే విధంగా, ఐఎఎస్, ఐపిఎస్ అధికారులయ్యేలా మరింత శ్రద్ధ చూపాల్సిందిగా అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు.

**48 వేల 440సీట్లకు లక్షా 47వేల 924దరఖాస్తులు**

నాలుగు సొసైటీల ఆధ్వర్యంలో 605 పాఠశాలలు ఉండగా,5.వ తరగతిలో ప్రవేశాల కోసం మే 8 వ తేదీన కామన ఎంట్రన్స్ నిర్వహించారు. మొత్తం 48 వేల 440 సీట్లకు గాను లక్షా 47వేల 924 మంది బాలబాలికలు దరఖాస్తు చేసుకున్నారు. గతేడాది ఈ సంఖ్య కేవలం 87వేల 773మంది మాత్రమ. కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ గురుకుల విద్యా సంస్థల సొసైటీ కార్యదర్శి రోనాల్డ్ రాస్,బీసీ గురుకుల విద్యా సంస్థల సొసైటీ కార్యదర్శి మల్లయ్య భట్టు, అధికారులు హన్మంతు నాయక్, సర్వేశ్వర్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిపథ్ నిర్ణయాన్ని తక్షణమే రద్దు చేయాలి

### రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కు వినోద్ కుమార్ లేఖ

హైదారాబాద్ జూన్ 18 (ప్రజా మంటలు) : ఇండియన్ ఆర్మీ లో కొత్తగా అగ్ని పథ్ పథకాన్ని తీసుకుని రావాలన్న నిర్ణయాన్ని తక్షణమే రద్దు చేసుకోవాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కు రాసిన లేఖలో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు.



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చర్యలు యువత ఆశలను నీరుగార్చే విధంగా ఉన్నాయని, ఇది ఏమాత్రం దేశానికి క్షేమకరం కాదని ఆయన అభిప్రాయపడ్డారు.
అగ్నిపథ్ పథకం దేశంలోని యువతలో అగ్నిని రాజేష్తోందని, ఇది దేశ భద్రతకు శ్రేయస్కరం, మోడీ ప్రభుత్వం మొదటి నుంచి అనాలోచిత నిర్ణయాలతో దేశ ప్రజలకు గందరోళానికి గురి చేస్తోందని, ఆర్మీ లో కాంట్రాక్ట్ పద్ధతిలో నియామకాలు జరపాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తనకు ఆశ్చర్యానికి గురి చేస్తోందని, కేంద్ర ప్రభుత్వ ఇలాంటి నిర్ణయంతో తన హృదయం గాయ పడిందని వినోద్ కుమార్ తెలిపారు.
భారత దేశం సరిహద్దుల్లో ప్రమాదకర పొరుగు దేశాలు పొంచి ఉన్నాయని, జమ్మూ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు శత్రువులతో ప్రమాదం ఉంటున్న ఇలాంటి సమయంలో ఆర్మీ లో అగ్నిపథ్ వంటి పథకం అమలులోకి తీసుకుని రానుండటం ఎంత ప్రమాదకరమో అర్థం చేసుకోవచ్చు అని వినోద్ కుమార్ వివరించారు.
అమెరికా, ఫ్రాన్స్, ఇటలీ వంటి దేశాలలో మిలటరీ శిక్షణ తప్పనిసరి అని, అందు కోసం ఆయా దేశాలలో కాంట్రాక్ట్ పద్ధతిలో ఆర్మీ రిక్రూట్మెంట్ జరుగుతుందని వినోద్ కుమార్ గుర్తు చేశారు. అలాంటి పరిస్థితులు మన దేశంలో లేవని, ఆ దేశాల పద్ధతులను నకలు చేస్తే ఎలా..? అని ఆయన ప్రశ్నించారు. మోడీ ప్రభుత్వం ప్రతిసారి సాయుధ బలగాలను ఎగతాళి చేస్తున్నారని, ఇది ఏమాత్రం మంచిది కాదని, దేశ వ్యాప్తంగా రాజుకుంటున్న ఆగ్రహ జ్వాలలను దృష్టిలో ఉంచుకుని, ఇప్పటికైనా అగ్నిపథ్ నిర్ణయాన్ని తక్షణమే రద్దు చేసుకోవాలని వినోద్ కుమార్ ఆ లేఖలో పేర్కొన్నారు.

## రామానంద తీర్థ సంస్థను సందర్శించిన రాష్ట్ర బీసీ కమిషన్

హైదారాబాద్ జూన్ 18 (ప్రజా మంటలు) : వృత్తుల నవీకరణ, జీవన ప్రమాణాల మెరుగుదల, ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు మున్నగు అంశాలపై అధ్యయనంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు సారథ్యంతో సభ్యులు



సి. హెచ్. ఉపేంద్ర, శుభప్రద్‌పటేల్ నూలి, కె.కిషోర్‌గౌడ్‌లతో కూడిన బృందం స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థను సందర్శించింది.
ఇక్కడ వివిధ వృత్తులు, నైపుణ్యాలలో శిక్షణ నిమిత్తం నిర్వహిస్తున్న కోర్సుల వివరాలను అడిగి తెలుసుకుంది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన టర్మ్స్ ఆఫ్ రిఫరెన్సుకు అనుగుణంగా బీసీ కమిషన్ ఈ అధ్యయనం కొనసాగిస్తుంది. సంస్థలో నిర్వహిస్తున్న కోర్సులు టైలరింగ్, మగ్గం పని, ఎంబ్రాయిడరీ, ఆటోమొబైల్, కంప్యూటర్ సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, ఎలక్ట్రికల్ తదితర శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో ప్రత్యక్షంగా సమావేశమై వివరాలను సేకరించారు. ఇంకా ఎలాంటి వృత్తి ఆధారిత కోర్సులను ప్రవేశపెట్టాలో అభ్యర్థులను కమిషన్ కోరింది. ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, సభ్యులు స్వామి రామానంద తీర్థ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సంస్థలో ఆద్యాంతం కలియతిరుగుతూ సమాచారాన్ని రాబట్టుకున్నారు. ఈకార్యక్రమంలో సంస్థ డైరక్టర్ డా.ఎన్.కిశోర్‌రెడ్డి, చౌటుప్పల్ ఆర్‌డిఓ సూరజ్ కుమార్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి పి. యాదయ్య, భూదాన్ పోచంపల్లి తహసిల్దార్ శ్రీమతి మీరాబాయి, తదితర అధికారులు పాల్గొన్నారు.





## రేకొండ గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవం

### - పాల్గొన్న మంజులా రెడ్డి

**చిగురుమామిడి జూన్ 18 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం రేకొండ గ్రామస్తుల ఆహ్వానం మేరకు గ్రామంలోని బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవానికి ఈ క్రమంలో విచ్చేసిన సామాజిక సేవకురాలు కర్రకంటి మంజులారెడ్డికి గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు.. అనంతరం పోచమ్మ తల్లి, పెద్దమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంజులారెడ్డి మాట్లాడుతూ.... ఊరంతా పండుగ వాతావరణం కనిపిస్తుందని, అందరు కలిసి కట్టుగా ఉంటూ, సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. నన్ను ఆహ్వానించిన గ్రామ ప్రజలకు ధన్యవాదములు తెలియచేస్తూ, మీరు చూపించిన అభిమానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. వీరి వెంట గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, మంజులక్క యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన 5వ విడత పల్లె ప్రగతి

**చిగురుమామిడి జూన్ 18 (ప్రజామంటలు):** ముగిసిన పల్లె ప్రగతి 15 రోజులుగా గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు పల్లె ప్రగతి పనుల్లో ఉన్నారు. మండలంలోని 17 గ్రామాల్లో ముగింపు



గ్రామసభలు నిర్వహించినట్లు ఎంపీడీవో నరసయ్య తెలిపారు. శనివారం గ్రామసభ నిర్వహించి ఇందుర్తి క్రీడా ప్రాంగణంలో విద్యార్థులకు, ప్రజా ప్రతినిధులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ స్వరూప స్వామి, ఎంపీటీసీ స్వప్న చిన్నస్వామి, ఉప సర్పంచ్ తోట సతీష్, వార్డు సభ్యులు కార్యదర్శి వెంకటరమణా రెడ్డి, ప్రధానోపాధ్యాయులు లక్ష్మణరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రగతి 5వ విడత ముగింపు గ్రామసభ

**గొల్లపల్లి జూన్ 18 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలంలోని ఇబ్రహీంనగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో పల్లె ప్రగతి 5వ విడతలో భాగంగా ముగింపు గ్రామ సభ సర్పంచ్ నేరెళ్ల గంగారెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. పల్లె ప్రగతి



లో భాగంగా ఇన్ని రోజులు కష్టపడిన గ్రామ పంచాయతీ సిబ్బంది ని గ్రామ రెవెన్యూ విఆర్ఏ లను సన్మానించడం జరిగింది. అలాగే (బాత్రూం) చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేరెళ్ల గంగారెడ్డి మండల స్పెషల్ ఆఫీసర్ సాయిబాబా, ఎంపిడీఓ జనార్ధన్ వార్డు సభ్యులు, మహిళా సంఘం అనూష, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, మహిళా సంఘం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో బాలికలకుపై చదువుల నిమిత్తం 'కెరీర్ గైడ్ లైన్స్'

**భీమదేవరపల్లి జూన్ 18 (ప్రజామంటలు):** మండలంలోని కేజీబీవీ లో బాలికలకు పై చదువుల నిమిత్తం కెరీర్ గైడ్ లైన్స్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో



పదవ తరగతి, ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థినిలకు సలహాలు, సూచనలు ఇచ్చారు. 2015 కేజీబీవీలో చదివిన వినీలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఏస్ కొత్తపల్లి టీచర్ సునీత, ఏస్ యంసి చైర్మన్ రజిత, స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాలగతిని మార్చిన పల్లె ప్రగతి

### దేశానికే ఒక రోల్ మోడల్‌గా నిలిచిన తెలంగాణ

### జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత

**జగిత్యాల జూన్ 18 (ప్రజామంటలు):** ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి. అభివృద్ధిలో



దేశానికి తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్ గా నిలిచిందని జగిత్యాల జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్

కొనియాడారు. శనివారం మండలంలో 5వ విడత పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ మండలంలోని సిర్పూర్ గ్రామంలో పచ్చదనంతో కూడిన గ్రామాభివృద్ధికి పాటుపడాలని జిల్లా జడ్పీ చైర్పర్సన్, ప్రజాప్రతినిధులతో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సారధ్యంలోపల్లె ప్రగతిలో పనులు శరవేగంగా పూర్తి చేసుకుంటూ గ్రామాలు కొత్త రూపు దాల్చుతున్నాయని కితాబు ఇచ్చారు. గ్రామాల గతిని మార్చిన పల్లె ప్రగతి ఒక నిరంతర కార్యక్రమం,పల్లె ప్రగతి ద్వారా గ్రామాల అభివృద్ధికి కృషిచేస్తున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో వైకుంఠ ధామాలు, డంపింగ్ యార్డు, సెగ్రిగేషన్ షెడ్లు, పల్లెప్రకృతి వనాలు, గ్రామీణ క్రీడ ప్రాంగణాలు పనులతో పరిశుభ్రమైన, పచ్చదనంతో కూడిన గ్రామాలను తీర్చిదిద్దుకుంటున్నామని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం పని చేసిన పారిశుధ్య కార్మికులను, అంగన్ వాడి టీచర్లను, ఆశ వర్కర్లను, ప్రజాప్రతినిధులను, అధికారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ సరోజన, సర్పంచ్ గోవింద్ నాయక్, ఏఎంసీ ఛైర్మన్ కదుర్ల నర్సయ్య, రైతు బంధు సమితి మండల కో ఆర్డినేటర్ జీవన్ రెడ్డి, ఎంపీటీసీ రామిరెడ్డి, పాక్స్ ఛైర్మన్ అంజిరెడ్డి, అడిషనల్ కలెక్టర్ వినోద్ కుమార్, ఎంఆర్ఓ, ఎంపీడీవో, ఎం పిఓ, అంగన్ వాడి టీచర్లు, ఆశా వర్కర్లు మరియు ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు బాసటగా సాదిక్ ఫౌండేషన్ : చైర్మన్ సాదిక్ అలీ

**జనగామ జూన్ 18 (ప్రజామంటలు):** సాదిక్ ఫౌండేషన్, జనగామ ఆధ్వర్యంలో పట్టణంలోని బస్టాండ్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు




సంఘీభావం భావం తెలియచేస్తూ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాదిక్ ఫౌండేషన్ చైర్మన్, న్యాయవాది సాదిక్ అలీ మాట్లాడుతూ.... ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ఉద్యమానికి బాసటగా ఉన్నామని,స్థానిక ఎమ్మెల్యే బాసరకు వెళ్లి జనగామ నియోజక వర్గ విద్యార్థులను కలవాలని,వారి తల్లిదండ్రుల ను తీసుకొని వెళ్లి వారికి ఈ రాష్ట్ర ప్రభుత్వ చర్యలను వివరించాలని కోరారు. అగ్నివీర్ పథకం పై నిరసన ప్రకటించడం ఆహ్వానిస్తూ,మరి బాసర విద్యార్థులను ఎందుకు మరిచారని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే వస్తానంటే తాము సకల సౌకర్యాల బస్సులో విద్యార్థుల తల్లి దండ్రులను బాసరకు తమ ఫౌండేషన్ ద్వారా తీసుకెళ్తామని సాదిక్ అలీ అన్నారు.కేసీఆర్ లేదా కేటీఆర్ రావాలని విద్యార్థుల డిమాండ్‌ను తాము సమర్థిస్తున్నామని అధికారములో ఉండి వారు భయపడటం ఎందుకని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే వస్తే ఛలో బాసర కార్యక్రమం నిర్వహిస్తామని సాదిక్ అలీ అన్నారు.జనగామ జిల్లాలో గల ట్రిపుల్ ఐటీ విద్యార్థుల తల్లిదండ్రులతో బాసర వెళ్లే కార్యక్రమం ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ అనుమతి సాధించి వెళుతామని, అనుమతి దొరకని పక్షంలో హైకోర్టు లో కేస్ వేసి ప్రభుత్వ అనుమతి పొందడానికి న్యాయ పోరాటం చేయ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థులు సాదిక్ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్నిపథ్ అల్లర్ల నిందితులకు గాంధీలో వైద్య పరీక్షలు

### అగ్నిపథ్ క్షతగాత్రులకు కొనసాగుతున్న ట్రీట్మెంట్

### మొత్తం 13 మందిలో 5 గురికి సర్జరీ

### గాంధీ వద్ద భారీ బందోబస్తు

**సికింద్రాబాద్ జూన్ 18 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో శుక్రవారం చోటుచేసుకున్న అగ్నిపథ్ అల్లర్లలో పాల్గొన్నవారిలో నుంచి మొదటగా 50 మంది నిందితులను రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈమేరకు 10 మంది చొప్పున నిందితులను రైల్వే పోలీసులు వైద్య పరీక్షల కోసం గాంధీ ఆసుపత్రికి శనివారం తీసుకొచ్చారు. వైద్య పరీక్షల అనంతరం వీరిపై కేసు నమోదు చేసి, అరెస్టు చేసే అవకాశం ఉంది.

**కొనసాగుతున్న ట్రీట్మెంట్:**

అల్లర్ల లో గాయపడ్డ 13 మంది యువకుల్లో ఐదుగురికి తీవ్ర గాయాలు అయ్యాయని, ఈ ఐదుగురికి అవసరమైన అత్యవసర సర్జరీలు చేశామని గాంధీ సూపరింటెండెంట్ ప్రొ.రాజారావు శనివారం తెలిపారు. ముగ్గురికి ఛాతీ భాగంలో తీవ్ర గాయాలు కాగా, మరొకరికి కాలు తోడ భాగం బాగా దెబ్బతిందన్నారు. మరొకరికి స్వల్ప సర్జరీ చేశామని, మిగిలిన 8 మంది పరిస్థితి బాగానే ఉందని, రెండు రోజుల్లో అబ్జర్వేషన్ చేసిన వీరిని ఆసుపత్రి నుంచి డిశ్చార్జీ చేస్తామన్నారు. వీరు మానసికంగా కొంత డిస్టర్బ్గా ఉన్నారని, వీరికి కౌన్సిలింగ్ ఇస్తామన్నారు. పిల్లెట్స్ (రబ్బర్ బుల్లెట్లు) ను సర్జరీ చేసిన వారి బాడీ నుంచి తీసివేశామని, కాని వాటి ఫోటోలు ఇవ్వమని, పోలీసులకు మాత్రమే ఇస్తామని సూపరింటెండెంట్ స్పష్టం చేశారు.

**గాంధీలో భారీ బందోబస్తు:**

అగ్నిపథ్ అల్లర్లలో గాయాలపాలై చికిత్స పొందుతున్న గాంధీ ఆసుపత్రి వద్ద భారీ సంఖ్యలో పోలీసులు మోహరించారు. అటు ఆర్‌పిఎఫ్, ఇటు సివిల్ పోలీసులతో గాంధీకి వెళ్ళే దారులన్నీ నియంత్రించారు. రోడ్డుకు అడ్డంగా బారికేడ్లు పెట్టి, ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నారు. పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి గాంధీకి శనివారం సాయంత్రం క్షతగాత్రులను పరామర్శించడానికి వస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు అప్రమత్తం అయ్యారు. అవసరమైతే గాంధీ వరకు వెళ్ళకముందే రేవంత్ ను అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించడానికి పోలీసులు వ్యూహం పన్నారు. పోలీసుల కళ్ళు గప్పి రేవంత్ రెడ్డి అంబులెన్స్ లో గాంధీలోకి





ప్రవేశించే అవకాశం ఉందన్న సమాచారం మేరకు పోలీసులు గాంధీ మెయిన్ గేట్ వద్ద ఆసుపత్రికి వచ్చే ప్రతి అంబులెన్స్‌ను ఆపి, వెనక డోర్ ఓపెన్ చేసి అందులోని పేషంట్ల ముఖం చూసి, అప్పుడు లోనికి అనుమతించడం గమనార్హం. రక్కుల మారి రేవంత్ ఎలాగైన తాను అనుకున్న ప్రదేశానికి వెళ్లగలిగిన దిట్ట అని, అందుకే అంబులెన్స్ లను తనిఖీ చేయాల్సి వస్తుందని ఓ ఏసీపీ వ్యాఖ్యనించారు.

## సమస్యలకు నెలవుగా వేలేరు ప్రాథమిక పాఠశాల

### సమస్యలకు నెలవుగా వేలేరు ప్రాథమిక పాఠశాల

### మరుగుదొడ్లు లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులు

### స్పందించని అధికారులు

**వేలేరు జూన్ 18 (ప్రజామంటలు):** వేలేరు మండల కేంద్రం లోని ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్లు లేక విద్యార్థులు






మరియు ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సంఘటన స్థానికంగా చోటుచేసుకుంది. స్వయంగా జిల్లా కలెక్టర్‌కు, మండల అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇంత వరకు ఎవరూ స్పందించ లేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోయారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలు ఎస్ఎంసి కమిటీకి కనిపించట్లేదా...? వేలేరు పాఠశాలకు ఒక చరిత్ర ఉంది, భారత దేశ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు చదువుకున్న పాఠశాలలో ఇలాంటి దుస్థితి దాపురించింది అని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేలేరు ప్రాథమిక పాఠశాల మన ఊరు మనబడి కార్యక్రమం కింద ఎంపిక అయినప్పటికీ ఇంకా పనులు ప్రారంభించక పోవడం పట్ల మతలబు ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. పాఠశాలకు విద్యార్థులను పంపించాలంటే భయంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. జిల్లా ఉన్నతాధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోని ఇప్పుడైనా సమస్యలను పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. ఎంపీడీవో రవీందర్ వివరణ కోరగా గత రెండు సంవత్సరాల కింద 1,90,000 రూపాయలు మంజూరయ్యాయని ఆ నిధులు సరిపోకపోతే మన ఊరు మన బడి కింద 3,20,000 రూపాయలు జిల్లా కలెక్టర్ మంజూరు చేశారని అన్నారు. తక్షణమే పనులు ప్రారంభించి పాఠశాల అభివృద్ధికి పాటుపడాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## శ్రీగిరి ప్రసన్న స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభం

### - వేద పండితుల ప్రత్యేక పూజలు

**సికింద్రాబాద్ జూన్ 18 (ప్రజామంటలు):** శ్రీనివాసనగర్ శ్రీగిరి ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు శనివారం ప్రారంభం అయ్యాయి. వేదపండితుల ఆధ్వర్యంలో ఆలయ నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించి పాత ఆలయ కూల్చివేత పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్, ఈఓ రాజేష్ కుమార్‌లు మాట్లాడుతూ.... ఆలయాన్ని అన్నివిధాల అభివృద్ధి చేసేందుకు పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, ఆలయ మూలమూర్తులను బాలాలయానికి తరలించి, దూపదీప నైవేద్యాలతో ఆర్జిత సేవలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఆలయ పునర్నిర్మాణం రెండేళ్లలో పూర్తి చేసేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నామని, ఈ వ్యవధిలో అన్ని ఆధ్యాత్మిక క్రతువులు బాలాలయంలోనే నిర్వహిస్తామన్నారు. పునర్నిర్మాణానికి ఆధ్యాత్మికవేత్తలు, ప్రజలు, భక్తులు తమవంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ స్తపతి వలినాయగమ్, శిల్పి వెంకటే ష్, పునర్నిర్మాణ కమిటీ ప్రతినిధులు పీఏఆర్ఎస్ సుబ్రహ్మణ్యం, బాలభాస్కర్ కుమార్, వేణుగోపాలరావు, లక్ష్మీనారాయణ, శివశంకరన్, నారాయణన్, సుజయ్ ప్రకాష్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాలలో బడిబాట

**జనగామ జూన్ 18 (ప్రజామంటలు):** జనగామ మండలంలోని చౌడారం కస్తూరిభాగాంధీ బాలికల పాఠశాలలో శనివారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. కేజీబీవీ పాఠశాలల ప్రత్యేకతలు, బాలికల విద్య ప్రాముఖ్యత గురించి వివరించడంతో పాటు పదవ, ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థినులకు కెరీర్ గైడెన్స్ మీద అవగాహన కల్పించారు. ఈ పాఠశాలలో చదివి ఉన్నత



విద్యను అభ్యసిస్తున్న పూర్వ విద్యార్థినులు పాఠశాలతో వారి అనుభందం, అనుభవాలు నూతన విద్యార్థినులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎసిడిపిఓపి ఇ. విక్టోరియా, బాలికల విద్య గురించి వివరిస్తూ కేజీబీవీ పాఠశాలలోని సదుపాయాలు సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలలో ఉండాలని అన్నారు. చౌడారం గ్రామ సర్పంచ్ ముక్క రాజయ్య, కార్యదర్శి కె. రాజు, పాఠశాల స్పెషల్ ఆఫీసర్, దూపం రాణి, తెలుగు లెక్చరర్ కొట్టె శ్రీలత పాల్గొన్నారు.

## భీమదేవరపల్లిలో తెలంగాణ క్రీడా ప్రాంగణం ప్రారంభోత్సవం

**భీమదేవరపల్లి జూన్ 18 (ప్రజామంటలు):** ప్రతి గ్రామంలో తెలంగాణ క్రీడా ప్రాంగణం నిర్మాణం చేయాలని ప్రభుత్వముచే జారీ చేయబడిన మార్గదర్శకాల మేరకు మండల కేంద్రం భీమదేవరపల్లిలో జడ్పీ చైర్మన్ డా. సుధీర్ కుమార్, డీఆర్డీఓ శ్రీనివాస్ కుమార్ లు క్రీడాప్రాంగణంను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ, క్రీడా ప్రాంగణాలు




యువతలో జనాదరణ పొందిన క్రీడలు ఖో- ఖో, కబడ్డీ, వాలీ బాల్ తదితర ఆటలకు స్ఫూర్తి నిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనితా రమేష్ యాదవ్, జెడ్పీటీసీ వంగ రవి, గ్రామ సర్పంచ్ సాతురి స్వాతి - నాగరాజు, ఎంపీటీసీ రమా ఆంజనేయులు, ఎంపిడిఒ లంకపల్లి భాస్కర్, ఎంపిఒ నాగరాజు, గుడికందుల మధు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

### బద్దిపోచమ్మ ఆలయానికి రూ. 50,116 అందజేసిన ఉద్యోగి

**చిగురుమామిడి జూన్ 18 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో పునర్ నిర్మిస్తున్న బద్ది పోచమ్మ ఆలయం నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన విద్యుత్ శాఖ ఉద్యోగి శెట్టి బాలయ్య శ్రీలత కుటుంబ సభ్యులు హరీష్ శ్రీవాణిలు 50,116 రూపాయలను శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... బద్ది పోచమ్మ ఆలయ అభివృద్ధికి భక్తులు విరాళాలు ఇచ్చేందుకు ముందుకు రావాలని కోరారు. ఆలయ నిర్మాణానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బాలయ్య కుటుంబ సభ్యులను శాలువాతో



ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు మిట్టపల్లి మల్లేశం, మాజీ ఎంపిటిసి కత్తుల రమేష్ యాదవ్, తోట శ్రీనివాస్, కాసర్ల మహేందర్,గంప వీరన్న, గంప తిరుపతి, యాదగిరి, వెంకన్న, గంప అంజన్న, మాజీ ఉప సర్పంచ్ మామిడి మొగిలి,ఎండి ఆసిన్, దరిపల్లి సంపత్, దరిపల్లి శ్రీనివాస్, మామిడి రమేష్, యువజన సంఘాల జిల్లా ఉపాధ్యక్షులు లు చట్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన 5వ విడత పల్లె ప్రగతి

**మల్యాల జూన్ 18 (ప్రజామంటలు):** ముగిసిన పల్లె ప్రగతి 15 రోజులుగా గ్రామాల్లో అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు పల్లె ప్రగతి పనుల్లో నిమగ్నమై ఉన్నారు. మండలంలోని 19 గ్రామాల్లో ముగింపు గ్రామసభలు నిర్వహించినట్లు ఎంపీడీవో శైలజ రాణి తెలిపారు. శనివారం గ్రామసభ నిర్వహించి ఓగులపూర్ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొన్నం సరోజన మల్లేశం, మండల పరిషత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులను
# అడ్డుకున్న పోలీసులు

**అంజనీ కుమార్ యాదవ్‌ను చిలకలగూడకు తరలింపు**

**సికింద్రాబాద్ జూన్ 18 (ప్రజామంటలు):** గాంధీ ఆసుపత్రి ఎమర్జెన్సీ వార్డులో చికిత్స పొందుతున్న సికింద్రాబాద్ అగ్నిపథ్ అల్లర్ల క్షతగాత్రులను పరామర్శించేందుకు శనివారం గాంధీలోకి రావడానికి యత్నించిన కాంగ్రెస్ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. గాంధీ మెయిన్ గేట్ వద్ద భారీగా మోహరించిన రైల్వే, సివిల్ పోలీసులు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజనీకుమార్ యాదవ్,



ఆలిండియా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ అనిల్ కుమార్ యాదవ్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను మెయిన్ గేట్ వద్ద నుంచి బలవంతంగా వ్యాన్ లోకి ఎక్కించారు. తర్వాత అంజనీకుమార్ యాదవ్ ను చిలకలగూడ, అనిల్ కుమార్ యాదవ్ తో పాటు పలువురు మహిళ నాయకులను బొల్లారం పోలీస్ స్టేషన్ లకు తరలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులకు, పోలీసుల మధ్య వాగ్వివాదం, తోపులాట జరిగింది. బాధిత యువకులను పరామర్శించడానికి వస్తే తమను అడ్డుకోవడం దుర్మార్గమని, సీఎం కేసీఆర్కు చివరి రోజులు దాపురించాయని కాంగ్రెస్ నాయకులు దుయ్యబట్టారు. రాష్ట్రంలో పోలీసు ప్రభుత్వం నడుస్తుందని, త్వరలో రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ సర్కార్ అని అన్నారు.

## చలివేంద్రాలను విజయవంతం చేసిన
# ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

– జెన్నపురెడ్డి సురేందర్ రెడ్డి (జెఎస్ఆర్)

**చిగురుమామిడి జూన్ 18 (ప్రజామంటలు):** వేసవి దృష్ట్యా హుస్నాబాద్ నియోజకవర్గంలో అన్ని మండలాలలో జెఎస్ఆర్ ఆదేశాల మేరకు టీం జెఎస్ఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాల ద్వారా బాటసారులకు, ప్రయాణికులకు, ప్రజలకు వేల లీటర్ల చల్లటి స్వచ్ఛమైన చల్లటి నీటిని అందిచాము అని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము. నిరంతరం ప్రజలకు నీటిని అందించేందుకు సహకారం అందజేసిన వారందరికీ పేరు పేరునా నా




ధన్యవాదాలు. మీరు నాపై చూపించిన ఆదరాభిమానాలు మరింత బాధ్యతను పెంచాయని తెలియజేస్తున్నాను అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ అభ్యున్నతి కోసం ఆరాటపడే వ్యక్తిని నిరంతరం మీకు అందుబాటులో ఉంటూ ఇకముందు కూడా సేవా కార్యక్రమాలు నియోజకవర్గ ప్రజలకు చేస్తా అన్నారు.

## న్యూ బార్న్ బేబిస్ కేర్‌పై ఒకరోజు శిక్షణ శిబిరం

**సికింద్రాబాద్ జూన్ 18 (ప్రజామంటలు):** తెలంగాణ ఛాప్టర్ సోసైటీ ఆఫ్ మిడ్ వైవ్స్, హిమాలయ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో బోయిగూడ లోని గాంధీ నర్సింగ్ కళాశాలలో శనివారం నవజాత శిశువుల సంరక్షణ అనే అంశంపై ఒక రోజు శిక్షణా శిభిరాన్ని నిర్వహించారు. శిభిరాన్ని గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొ. రాజారావు, నిలోఫర్ ఆసుపత్రి నియోనాటలజీ విభాగం హెచ్ఓడీ డా.




అలివేలు, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ విద్యుల్లత, గాంధీ నర్సింగ్ సూపరింటెండెంట్ మంగమ్మ లు ప్రారంభించారు. తెలంగాణలో నవజాత శిశువు మరణాలను తగ్గించాలని కోరారు. తెలంగాణలో ప్రతివెయ్యి మంది నవజాత శిశువుల్లో మరణాల సంఖ్య తగ్గించాలని కోరారు. నవజాత శిశువుల్లో మరణాల సంఖ్య 2015 లో 35 ఉండగా, 2021 లో 21 కి తగ్గిందన్నారు. వైద్యులతో పాటు నర్సింగ్ స్టాఫ్ పాత్ర ఎంతో ముఖ్యమైనదని అన్నారు. శిభిరంలో గాంధీ, ఉస్మానియా, నిలోఫర్, ఆంధ్ర మహిళా సభ తదితర ఆసుపత్రుల నుంచి 250 మంది నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

మానకొండూర్ నియోజకవర్గం బెజ్జంకి మండల కేంద్రంలోని తాడిశెట్టి భూమయ్య కుమార్తె వివాహానికి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించిన మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే, విప్ మరియు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆరెపల్లి మోహన్ మరియు ఫుడ్ కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్.



# అంగరంగ వైభవంగా బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం

## ప్రత్యేక పూజలు చేసిన హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితెల

**చిగురుమామిడి జూన్ 18 (ప్రజామంటలు):** మండలంలోని,పెద్దమ్మ పల్లె అలాగే బంజేరుపల్లిలో అంగరంగ వైభవంగా బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం మండలంలోని పెద్దమ్మ పల్లె (రేకొండ) బండారుపల్లి, గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.



మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. మొదటి రెండ్రోజులు ప్రత్యేక పూజలు చేసి మూడోరోజు వైభవంగా బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠ చేశారు. పెద్దమ్మ పల్లె లో నిర్వహించిన గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. వాడ వాడ నుంచి జనం తరలివచ్చారు. భూలక్ష్మి శ్రీ మహాలక్ష్మి బొడ్రాయి విగ్రహాల ప్రతిష్ట ప్రాంతం భక్తజన సంద్రమైంది. కలష గణపతి పూజ, పుణ్యహవచనం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పూజారులు వేద మంత్రోచ్ఛరణలతో ప్రతిష్టా మహోత్సవాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. మహి ళలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లి గ్రామ దేవతలు, పోచమ్మ ఆలయంలో బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమానికి గ్రామస్తుల బంధువులు, ఆడపడుచులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. మూడురోజుల పాటు గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. పోతురాజుల ఊరేగింపులు, బోనాలు వంటి కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

**ప్రత్యేక పూజలు చేసిన హుస్నాబాద్ ఎమ్మెల్యే**

కన్నుల పండుగగా సాగుతున్న బొడ్రాయి గ్రామ దేవతల మహోత్సవంలో పాల్గొని దేవతా మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితెల సతీష్ కుమార్ మాట్లాడుతూ..... తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బొడ్రాయి పండుగ నిర్వచనం అన్నారు. బొడ్రాయి అనేది గ్రామ దేవతలకు ప్రతినిధి అన్నారు. ఊరి భౌగోళిక పరిమాణం, ఊరి నిర్మాణం పైన ప్రజలాంటిదరికీ అవగాహన కల్పించడం కోసమే ఈ పండుగ చేస్తారని అంటారన్నారు. ప్రతీ ఒక్కరు తమ తమ మత ఆచారాల కు అనుగుణంగా దైవ చింతన ను కలిగి ఉండాలని తద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని అందులో భాగంగానే ఆడపడుచులను సైతం పిలుస్తారని... ఊరిలోని వారంతా సుఖసంతోషాలతో ఉండాలని వారు అన్నారు. అనంతరం రేకొండ గ్రామంలో కంప లత ప్రమాదవశాత్తు నడవలేని పరిస్థితిలో ఉన్న వారికి సీఎం, ఆర్ ఎఫ్ చెక్కును వారి ఇంటికి వెళ్లి అందించి వారి కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొత్త వినిత, శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఉప సర్పంచులు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, టిఆర్ఎస్ కార్యకర్తలు, టిఆర్ఎస్ రైతు కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజుల్లో అఖిలపక్షమన్నా కేసీఆర్‌కు ఐదేండ్లు దాటినా అఖిలపక్షం యాదోస్తలేదో, ఏమో..?

**జనగామ జూన్ 18 (ప్రజామంటలు):** వర్గీకరణకు అనుకూలం అంటూనే పార్లమెంటులో బిల్లు పెట్టకుండా మోసం చేస్తున్న బీజేపీని ఎండగట్టడంలో ప్రతిపక్ష కాంగ్రెస్, అధికార టీఆర్ఎస్ పార్టీలు



పూర్తిగా విఫలమయ్యాయని, తమ పార్టీ ఎంపీల చేత రకరకాల సమస్యల మీద పార్లమెంట్ లో మాట్లాడిస్తున్న తమరు పాలకులపై పైసా భారం పడని న్యాయమైన వర్గీకరణ సమస్య మీద మాట్లాడే సమయం దొరకలేదా? వర్గీకరణ చట్టబద్ధత కోసం రెండు రోజుల్లోనే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రం మెడలు వంచి వర్గీకరణ సాధిస్తా ఈ పోరాటానికి నాయకత్వం వహిస్తూ అని గొప్పలు చెప్పిన కేసీఆర్ ఐదేళ్లు దాటిన అఖిలపక్షం యాదోస్తాలేదా అని ఎం.ఎస్.ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ ప్రశ్నించారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే విషయంలో తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్న కేంద్రప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా తలపెట్టిన మాదిగల సంగ్రామ యాత్ర నేటితో 11వ రోజుకు చేరుకుంది. అంకుశాపూర్, తరిగొప్పుల, అబ్దుల్ నాగారం గ్రామాల్లో యాత్ర కొనసాగింది. ఈసందర్భంగా తరిగొప్పులలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించి ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో పాల్గొని మాట్లాడుతూ.. వర్గీకరణ పట్ల బీజేపీ మోసం చేస్తుంటే ప్రతిపక్ష కాంగ్రెస్ అధికార టీఆర్ఎస్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తూ తీరని అన్యాయం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత మీదనే మాదిగ, మాదిగ ఉపకులాల భవిష్యత్తు ఆధారపడి ఉందని పండిట్ దీన్ దయాల్ అంత్యోదయ స్ఫూర్తికి అనుగుణంగా నడిచే పార్టీ మాదని చెప్పుకునే బీజేపీ నేతలకు దిన్ దాయల్ స్ఫూర్తికి అనుగుణమైన వర్గీకరణపై నాంచివేత ధోరణి ఎందుకు అవలంభిస్తున్నారని, సిద్ధాంతాన్ని తుంగలో తొక్కి సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తున్నారని మండిపడ్డారు. బిజెపి జాతీయ సమావేశాల కంటే ముందే వర్గీకరణపై తేల్చాలని లేకపోతే బీజేపీ మీద యుద్ధాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. వర్గీకరణ పోరాటానికి నేనే నాయకత్వం వహిస్తా.. రెండు రోజుల్లోనే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి పెంచుతామన్న కేసీఆర్ ఐదేళ్లయిన అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లకుండా తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు. వర్గీకరణ సాధనకు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు జూలై 2న తలపెట్టిన సడక్ బంద్ జాతీయ రహదారుల దిగ్బంధనాన్ని, జులై 03న ఛలో హైదరాబాద్ మాదిగల గర్జన మహాప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండలానికి ప్రవేశించిన పాదయాత్ర బృందానికి ఎం.ఎస్.పి మండల ఇంచార్జి చింతల ఆనంద్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు గద్దల కిషోర్ మాదిగ నేతృత్వంలో ఘన స్వాగతం పలుకగా, ఈకార్యక్రమంలో పాదయాత్ర బృందం జిల్లా కో-కన్వీనర్ ఇనుముల అనిల్ మాదిగ, నేతలు పాలామకుల శ్రావణ్ కుమార్ మాదిగ, పొట్టి రమేష్ మాదిగ, మూటకోరు వెంకటేష్ మాదిగ, ఇనుముల ప్రభాస్ మాదిగ, ప్రశాంత్ మాదిగ, శ్రీకాంత్ మాదిగ, చింతల భాస్కర్ మాదిగ, బుచ్చాల వంశీ, నరేష్, చింతల సుధాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# జులై 2న సడక్ బంద్‌ను విజయవంతం చేయాలి

**జనగామ జూన్ 18 (ప్రజామంటలు):** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధతపై బిజెపి తమ నిర్లక్ష్య ధోరణి విడనాడాలని, వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి మాదిగల్ని మోసం చేయాలని చూస్తే



ఊరుకునే ప్రసక్తి లేదని అందులో భాగంగా జూలై 2న చేపట్టే సడక్ బంద్ ను విజయవంతం చేయాలని ఎం.ఎస్.పి జనగామ జిల్లా ఇంచార్జి ఇనుముల నర్సయ్య మాదిగ, రాష్ట్ర నాయకులు కొయ్యడ మల్లేష్ మాదిగలు పిలుపునిచ్చారు. జనగామ జిల్లా కేంద్రంలో జులై 02 సడక్ బంద్, జులై 03 ఛలో హైదరాబాద్ మాదిగల గర్జన విజయవంతానికి ఎం.ఎస్.పి. ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ఎస్సీ వర్గీకరణ విషయంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి సమస్యను పరిష్కరించకుండా మాదిగలను మోసం చేసిందని అన్నారు. కేంద్ర బీజేపీ హాలో మోసం చేస్తుంటే ప్రశ్నించాల్సిన ప్రధాన ప్రతిపక్ష కాంగ్రెస్ మౌనం వహిస్తుందని, అధికార టీఆర్ఎస్ అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. హైదరాబాద్‌కు వచ్చే ప్రధాని వర్గీకరణ విషయంలో స్పష్టత ఇవ్వాలని లేకపోతే జూలై 2న సడక్ బంద్ తో జాతీయ రహదారులు దిగ్బందిస్తామన్నారు. మాదిగలు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఉద్యమించాలని వర్గీకరణ పోరాటంలో భాగస్వాములు కావాలని అన్నారు. ఈకార్యక్రమంలో విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి కుమార్, ఎం.ఎస్. పి. జనగామ మండల ఇంచార్జ్ నిర్మల భాస్కర్ మాదిగ, రఘునాథపల్లి ఇంచార్జి కోడిదేటి కుమార్ మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్ బిర్రు నగేష్, వి.హెచ్.పి.ఎస్. జిల్లా గౌరవ అధ్యక్షులు ఘనపూర్ ఇంచార్జి చాడ ఏలీయా మాదిగ, జాఫర్ గడ్ ఇంచార్జి చింత ఎల్లస్వామి మాదిగ, ఎం.ఎస్.పి. సీనియర్ నాయకులు నలిమేల నాగరాజు మాదిగ, చిల్పూర్ ఇంచార్జి అరూరి శ్రీనివాస్ మాదిగ, ఇనుముల యాదగిరి మాదిగ, ఎం.ఎస్.పి నేతలు రంగు శ్రీనివాస్ గౌడ్, మహమ్మద్ రఫిక్, వి.హెచ్.పి.ఎస్ నేతలు గద్దం సోమరాజ్, తాటికాయల హరిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలి

**ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**జగిత్యాల జూన్ 18 (ప్రజామంటలు):** జగిత్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులు తమ



నియామకానికి కృషి చేసినందుకు ఎమ్మెల్యేను క్వార్టర్స్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందజేయగా శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జగిత్యాల జిల్లాలో అతిపెద్ద మార్కెట్ జగిత్యాల వ్యవసాయ మార్కెట్ అని, మార్కెట్ కి పండ్లు, పప్పులు, దాన్యం పెద్ద మొత్తంలో వస్తుంటాయని, 4 కోట్ల తో సమీకృత మార్కెట్ రాగా అదనంగా మార్కెట్ కి 10 ఎకరాల స్థలం కేటాయించిన ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు అని అన్నారు. చల్ గల్ మార్కెట్ లో రాష్ట్రం వచ్చిన తర్వాత కోల్డ్ స్టోరేజ్, వెయిట్ మిషన్, గోదాంలు, పండ్ల మార్కెట్ లో ఒక లక్ష ఎస్ఎఫ్టీ తో షెడ్లు నిర్మాణం ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, మార్కెట్ అభివృద్ధికి నూతన పాలక వర్గం చిత్త శుద్దితో కృషి చేయాలని అన్నారు. రైతు సమస్యల పరిష్కారం కోసం నూతన పాలక వర్గం కృషి చేయాలని ఈసందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎంసీ ఛైర్మెన్ నక్కల రాధ రవీందర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఆసిఫ్, డైరెక్టర్‌లు జనగాం నరేష్, పులిషెట్టీ శ్రీనివాస్, శారద, జై రాంసురేష్, ఆనంద్ రావు, విజయ్, మల్లారెడ్డి, దమ్మ రాజిరెడ్డి, కోలగాని లచ్చన్న, గర్వందుల గంగన్న, రాజేష్, గంగాధర్‌లు ఉన్నారు.

మానకొండూర్ నియోజకవర్గంలో జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన రాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్మెన్ మరియు మానకొండూర్ శాసనసభ్యులు డా. రసమయి బాలకిషన్. ఆయనతో పాల్గొన్న పార్టీ మండల అధ్యక్షుడు మరియు నుస్తులాపూర్ గ్రామ సర్పంచ్ రావుల రమేష్ తదితరులు



తెలంగాణ రాష్ట్ర క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ కౌన్సిల్‌కు సభ్యునిగా ఆకుల సంజయ్ రెడ్డిని ప్రభుత్వం నామినేట్ చేసింది.





# పల్లె ప్రగతి ముగింపు సభ

**తరిగొప్పుల జూన్ 18 (ప్రజామంటలు):** పల్లె ప్రగతి 5వ విడత నేటితో ముగించారు. మండలంలోని అన్ని గ్రామాలలోని సర్పంచ్ ల ఆధ్వర్యంలో ముగింపు సభ జరిగింది. పల్లె ప్రగతిలో చేసిన పనులు మరియు తరువాత చేయవలసిన పనులను గురించి సభలో మాట్లాడారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకున్న గ్రామాల్లో పరిస్థితులు బాగున్నాయని, పనులు పురోగతిలో ఉన్నాయని స్థానికులు అంటున్నారు. ఈ కార్యక్రమంలో అక్కరాజుపల్లి గామంలో సర్పంచ్ వీరేందర్, కార్యదర్శి అమరేందర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ యాదగిరి పాల్గొన్నారు. బొతగట్టు నాగారం సర్పంచ్ ఇరుమల్ల బాలామణి కార్యదర్శి భుక్య రవీందర్ నాయక్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పిల్లలకు
# సామూహిక అన్నప్రాసన, అక్షరాభ్యాసం

**గొల్లపల్లి జూన్ 18 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలం లక్ష్మీపూర్ అంగన్వాడి సెంటర్ 1.లో శనివారం, సర్పంచ్ దావు మల్లక్క-సత్తయ్య ఆధ్వర్యంలో అంగన్వాడీ పిల్లలకు సామూహిక అన్నప్రాసన, అక్షరాభ్యాస



కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దావు మల్లక్క- సత్తయ్య, ఎంపిటిసి. గోవిందుల లావణ్య- జలపతి, ఉప సర్పంచ్ గుడ్ల నర్సయ్య, అంగన్వాడి టీచర్ స్వప్న, ఏఎన్ఎం చిలకమ్మ, ప్రధానోపాధ్యాయులు ఆనంద్, ఆశా కార్యకర్తలు, పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జగిత్యాల జిల్లా మేడిపల్లి పెట్రోల్ బంకు సమీపంలో రోడ్డు దాటుతున్న జింకను అతివేగంగా వెళ్తున్న వ్యాను డీ కొట్టడంతో జింక మృతి. స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించగా మృతి చెందిన జింకను తీసుకెళ్లిన అటవీ అధికారులు.



## ప్రత్తి సాగులో మెళకువలపై
# అవగాహన సదస్సు

**భీమదేవరపల్లి జూన్ 18 (ప్రజామంటలు):** మన రాష్ట్రంలో ప్రధాన వాణిజ్య పంట పత్తి అని, అధిక సాంద్రత పద్దతిలో రైతులు పత్తి సాగు నిర్వహణ




చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ రెడ్డి సింగ్, ఏడీఏ దామోదర్ రెడ్డి అన్నారు. శనివారం ములుకనూర్ రైతు వేదికలో రైతులకు పత్తి సాగు మెలుకువలపై అవగాహన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ మన దేశంలో గుబురుగా పెరిగే, హైబ్రిడ్ వంగాడాలు సాగులో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సైంటిస్ట్ రాంప్రసాద్, ఏఒ కమలాకర్, మండల వ్యవసాయ అధికారి అఫ్జల్, అంజలి, కె.నాగరాజ్, టి. ఆశాదీప్, రమణా రెడ్డి రాశి సీడ్స్ సేల్స్ ఆఫీసర్, హరీష్, అచ్యుత్ రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

## బహుజన రాజ్యాధికార యుద్ధ ర్యాలీ బహిరంగ సభ

**జనగామ జూన్ 18 (ప్రజామంటలు):** రాష్ట్రంలో బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ బహుజన రాజ్యాధికార యాత్ర 300 రోజులు పూర్తయిన సందర్భంగా జూన్ 26 న భారతదేశపు రిజర్వేషన్ల ప్రధాత ఛత్రపతి సాహు మహారాజ్ జయంతి రోజున భారీ బహిరంగసభ



ఇంచార్జిలను నియమించారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జనగామ నియోజకవర్గానికి బి.ఆర్.వై. 100 రోజులు బహిరంగ సభకు ఇంచార్జిలుగా ముస్త్యాల రామచంద్రం, రామకృష్ణ, జక్కుల వెంకట్, జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ జేరిపోతుల కుమార్ నియమించారు. ఈ సందర్భంగా శనివారం జనగామ నియోజకవర్గం తరిగొప్పుల, నర్మెట జనగామ మండలం, పట్టణంలో పర్యటించారు. ఓబుల్ కేశపురం గ్రామంలో జేరిపోతుల మల్లేశంని పార్టీలో చేర్చుకుని మండల కన్వీనర్ బాధ్యత అప్పగించారు. జనగామ పట్టణంలో రిటైర్డ్ ఉద్యోగి ఇంజనీర్ కృపాదానం, రొడ్డ సుధాకర్, డాక్టర్ బూడిద రవి, కట్కూరి రఘు, కందుకూరి హరీష్ ను పార్టీ లోకి ఆహ్వానించారు.



## ఆశ్రమ పాఠశాల పూర్వ
# విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**గొల్లపల్లి జూన్ 18 (ప్రజామంటలు):** గొల్లపెల్లి మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాల లో 2010 -2011 నుంచి 2022 విద్యా సంవత్సరం పదవ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం శనివారం ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా తమ విద్యాబుద్ధులు నేర్పి జీవితంలో స్థిరపడడానికి ప్రోత్సాహాన్ని అందించిన ఉపాధ్యాయులు పూలమాలవేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. వివిధ ప్రాంతాల్లో వివిధ రంగాల్లో స్థిరపడి ప్రస్తుతం పలు ఉన్నత ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న పూర్వ విద్యార్థులను అధిక సంఖ్యలో తరలి వచ్చి తమ తీపి జ్ఞాపకాలను నెరవేర్చుకున్నారు. ఒకరి గురించి ఒకరు క్షేమ సమాచారాలు తెలుసుకొని ఆనందోత్సాహాలతో ఆటపాటలతో హంగామా చేశారు. అనంతరం సామూహిక భోజనాలు చేశారు. ఈ సందర్భంగా కేజీబీవీ పాఠశాల విద్య అభ్యసించడం గొప్ప అదృష్టమని తమ జీవితంలో స్థిరపడేలా చేసింది. ఉపాధ్యాయులు నాణ్యమైన బోధనతో తమ ప్రతిభావంతులుగా మిగిలానని పేర్కొన్నారు పూర్వ విద్యార్థులను, ఉపాధ్యాయులను సన్మానించారు. ప్రత్యేక అధికారి పద్మ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అగ్గి వీరులు
(పాట)

ఆకలితోటి ఆటలాడితే
అగ్గె మండెనురా యువత
అగ్గివీరులు భగ్గుమన్నరు
పరిపాలన మీద ఆ అగ్నిపత్ పైనా
శ్రీశ్రీ

అగ్రిమెంటు ఆర్మీ ఎందుకని
దేశ రక్షణకు షరతులెందుకని
ప్రశ్నించినందుకు ప్రతీకారంగా
కాల్పులు జరిపి మారణహోమం
శ్రీశ్రీ

యువకులందరు సిఫాయిలయ్యి
దేశరక్షణకు ముందు నిలబడి
శత్రువు నెదిరించాలనుకుంటే
పాలకులే ప్రాణాలు తీసిరి.
శ్రీశ్రీ

నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి
మస్తిష్కంలో మనువాదంరా
భారత దేశం భగ్గుమన్నది
కబర్దార్ అని కదిలెను యువత
శ్రీశ్రీ

**రచన: సాంబరాజు యాదగిరి, జనగామ**

# జంతువుల కోసం బ్లడ్ బ్యాంక్ అండ్ రీసెర్చ్ సెంటర్

### రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ వినోద్ కుమార్

**హైదరాబాద్ జూన్ 18 (ప్రజామంటలు):** మూగజీవాల



ఆరోగ్య పరిరక్షణ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని జంతువుల కోసం బ్లడ్ బ్యాంక్ అండ్ రీసెర్చ్ సెంటర్ ను ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ అభిప్రాయపడ్డారు. శనివారం మంత్రుల నివాసంలో ఆల్ ఫర్ ఎనిమల్ ఫౌండేషన్ ఫౌండర్ శ్రీలక్ష్మి భూపాల్, ఎనిమల్ బ్లడ్ లైన్ ఫౌండర్ శివ కుమార్ వర్మ లు రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ వినోద్ కుమార్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జంతువుల పట్ల ప్రభుత్వ పరంగా ఎన్జీవో సంస్థలకు అందజేయాల్సిన చేయూత గురించి చర్చించారు. హైదరాబాద్ శివారులోని రాజేంద్రనగర్ లో ఉన్న పీవీ నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీ ప్రాంగణంలో జంతువుల బ్లడ్ బ్యాంక్ సహా జంతువుల ఆరోగ్య పరిరక్షణ కోసం బ్లడ్ రిసెర్చ్ సెంటర్ ను నెలకొల్పే విషయాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకుని వెళ్తానని వినోద్ కుమార్ వారికి తెలిపారు. ఈ నేపథ్యంలో పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అధర్ సిన్హా, వెటర్నరీ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ రవీందర్ రెడ్డి లతో వినోద్ కుమార్ మాట్లాడారు. మూగజీవాల సంరక్షణ కోసం అంకితభావంతో, నిస్వార్థంగా కృషి చేస్తున్న శ్రీలక్ష్మీ భూపాల్, శివకుమార్ వర్మ లను వినోద్ కుమార్ అభినందించారు.

# అగ్నిపత్ పథకాన్ని ఉపసంహరించుకోవాలి

### ఆర్మీలో పనిచేసేందుకు తీసుకుంటున్న శిక్షణ నాలుగేండ్లకేనా?
### వారిలో 25 శాతం మందిని కొనసాగిస్తూ....
### మిగతా 75 శాతం మందికి రిటైర్మెంట్ ఇవ్వడం సమంజసమేనా?



**చిగురుమామిడి జూన్ 18 (ప్రజామంటలు):** దేశ వ్యాప్తంగా దేశ సేవకై తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ఆర్మీ లో చేరడానికి వస్తున్న యువతకు కాంట్రాక్టు పద్ధతిన తాత్కాలికంగా నాలుగైదు సంవత్సరాలకు పరిమితం చేస్తూ కేవలం 25 శాతం మంది అభ్యర్థులు మాత్రమే పర్మినెంట్ సేవకై ప్రవేశపెట్టిన అగ్నిపత్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహ రించుకోవాలని పాత పద్ధతి లోనే ఆర్మీ రిక్రూట్మెంట్ చేపట్టాలని బిసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచారకార్యదర్శి దాసరి ప్రవీణ్ కుమార్ నేత డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ.... దీనివల్ల అనేక పరిణామాలు జరిగే అవకాశాలు ఉన్నాయి మిగతా 75 శాతం మంది అభ్యర్థులు అన్యాయం జరుగుతుంది దేశ సేవ చేయడానికి కాంట్రాక్ట్ పద్ధతిన నిర్వహించడం దిక్కుమాలిన చర్య అని దుయ్యబట్టారు. కాంట్రాక్టు ప్రాతిపదికన ఆర్మీలో నియమించుకోవ డానికి తీసుకొచ్చి అగ్నిపత్ స్కీం నిరసిస్తూ శుక్రవారం ఉదయం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ సహా దేశ వ్యాప్త నిరసనలకు కేంద్రప్రభుత్వమే బాధ్యత వహించాలని కోరారు. నిరసనలు తెలుపుతున్న అభ్యర్థులపై పోలీసులు కాల్పులు జరుపడాన్ని తీవ్రంగా ఖండించారు. ఆ కుటుం బానికి పూర్తి బాధ్యత వహించి అన్ని విధాలుగా ఆదుకోవాలని గాయాలైన యువకులకు మెరుగైన వైద్యం అందించాలని దాసరి ప్రవీణ్ కుమార్ నేత డిమాండ్ చేస్తూ భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలంటే పాత పద్ధతిలోనే ఆర్మీ రిక్రూట్మెంట్ జరగాలని అన్నారు.



## గౌరవెల్లి ప్రాజెక్టులోకి
# గోదావరి జలాలు రావాలి

**అక్కన్నపేట్ జూన్ 18 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల కేంద్రంలో గౌరవెల్లి ప్రాజెక్టును వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ తెరాస ఆధ్వర్యంలో రైతులు రిలే దీక్షలు చేపట్టారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ ను ప్రారంభిస్తే హుస్నాబాద్, అక్కన్నపేట మండలాలతో పాటు నియోజక వర్గంలోని అన్ని మండలాలు పాడి పంటలతో సస్యశ్యామలం అవుతాయని పలువురు తెరాస, రైతు సంఘాల నాయకులు అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టును ప్రారంభించేంత వరకు దీక్షను కొనసాగిస్తామని, రేపటి నుండి మరింత ఉధృతం చేస్తామన్నారు. ఇప్పటికే 90% భూ నిర్వాసితులకు పరిహారం అందిందని, మరో 10 శాతం మందికి పరిహారం ఇస్తామని స్థానిక ఎమ్మెల్యే సతీష్ కుమార్, మంత్రి హరీష్ రావు చెబుతున్న ప్రతిపక్షాలు భూనిర్వాసితులను రెచ్చగొడుతూ గౌరవెల్లి ప్రాజెక్ట్ పనులను అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ నీళ్లతోనే ఈ ప్రాంత రైతులంతా బాగుపడుతారని, దయచేసి భూ నిర్వాసితులు ప్రతిపక్షాల మాటలు నమ్మి ప్రాజెక్టు పనులను అడ్డుకోవద్దని విజ్ఞప్తి చేశారు.

# ఈనెల 21న యోగా దినోత్సవాన్ని బూత్ స్థాయిలో నిర్వహించాలి

**జనగామ జూన్ 18 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆరుట్ల దశమంత రెడ్డి మాట్లాడుతూ.... ఈ నెల 21వ తేదీ యోగా దినోత్సవాన్ని బూత్ స్థాయిలో నిర్వహించాలని, అదే విధంగా జూలై మూడవ తేదీ నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభ హైదరాబాద్ గ్రౌండ్ లో ఉంటుందని, దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకొని భారీ ఎత్తున జన సమీకరణ చేసి సభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జనగామ జిల్లా ఇన్చార్జి పాపారావు , బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు. కె వి



ఎల్ ఎన్ రెడ్డి, గాడిపల్లి ప్రేమలతా రెడ్డి, ఉడుగుల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు సౌడ రమేష్, శివరాజ్ యాదవ్, కర్ర శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప, దుబ్బ రాజశేఖర్, జిల్లా ప్రచార కార్యదర్శి పెద్దొజు జగదీశ్, మండల అధ్యక్షులు, జిల్లా ఆఫీస్ బేరర్లు, మండల ఇన్చార్జి తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిపథ్‌ను వెంటనే రద్దు చేయాలి

**జనగామ జూన్ 18 (ప్రజామంటలు):** కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ల సేవలో దేశాన్ని తాకట్టుపెట్టే స్కీమ్ అగ్నిపథ్ ను వెంటనే రద్దు చేయాలని, ఆర్మీ రిక్రూట్మెంట్ పరీక్ష యదావిధిగా నిర్వహించాలని సిపియం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి అబ్బాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రోజున సిపియం జనగామ జిల్లా, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యదర్శి అధ్యక్షతన స్థానిక పార్టీ జిల్లా కార్యాలయం నుండి స్థానిక బస్టాండ్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహం వరకు మోడీ హటావో, దేశ్ బచావో నినాదాలు




చేస్తూ ర్యాలీగా వెళ్లి బస్టాండ్ చౌరస్తాలో రాస్తారోఖో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి అబ్బాస్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు, ఇర్రి అహల్య, జిల్లా కమిటీసభ్యులు బూడిద గోపి, జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, పార్టీ నాయకులు కళ్యాణ లింగం, ధర్మభిక్షం, దూసరి నాగరాజు, భాషూపాక విష్ణు, మారెడ్డి వినోద్, గాడి శివ, సిద్ధిరాల ఉపేందర్, పోత్కనూరి కనకాచారి., కళ్యాణ్, మోకు విప్లవ్, మాలోత్ తరుణ్. భూక్య యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## పందిరి కూరగాయల సాగు : లాభాలు బాగు

**మంథని జూన్ 18 (ప్రజామంటలు):** మంథని మండలంలోని ఆరెంద గ్రామంలో జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణ అభివృద్ధి బ్యాంకు "నాబార్డ్" సహకారంతో జనవికాస గ్రామీణాభివృద్ధి సంస్థ అధ్వర్యంలో సేంద్రియ పద్ధతిలో కూరగాయల సాగును, ఎరువుల ధరలు భారం కావొద్దన్న సంకల్పంతో సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లించి రైతులను అభివృద్ధి చేసేందుకు వాతావరణ నిర్ధారణ ప్రాజెక్టు కింద చేపట్టింది. ఇందులో



భాగంగానే పంట పెట్టుబడి తగ్గించడం ఆ పంటల ద్వారా రైతులు ఆర్థిక ప్రయోజనం కల్పించాలన్న ఉద్దేశంతో మెదక్ జిల్లాలోని తునికి కృషి విజ్ఞాన కేంద్రం డాక్టర్ రామానాయుడు వ్యవసాయ పరిశోధన మండలి వ్యవసాయ క్షేత్రంలో జీరో బడ్జెట్ నేచురల్ ఫామింగ్, సిస్టమ్ లో కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ రవికుమార్, ఎస్. బాలమురళీ చే ట్రైనింగ్ కల్పించారు. చొప్పదండి మండలంలోని పెద్దకుర్మపల్లి లో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రిసెర్చ్ (ఐసిఏఆర్) అవార్డు గ్రహీత మల్లికార్జున్ రెడ్డి చేస్తున్న ఇంటిగ్రేటెడ్ ఫామింగ్ సిస్టమ్ లో సేంద్రియ వ్యవసాయం లోకల్ ఆర్గానిక్ పద్ధతిలో తను సాగు పద్ధతులను ఆరెంద రైతులకు విశ్లేషించారు. ఇలా అనేక రకాలుగా సేంద్రియ సాగు విధానంపై పందిర్ల సాగుద్వార కూరగాయలు పండించే విధానంపై జనవికాస గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా అవగాహన కల్పిస్తుంది నాబార్డ్. ఇందులో భాగంగానే గ్రామంలో 15 మందికి గ్రీన్ మెన్యూర్, కోసం 5 మందికి వేసవి దుక్కులు దున్నుటకు, రెండు ఫారం ఫండ్ పందిరి కూరగాయల సాగు పనులకు నాబార్డ్ గ్రాంట్ విడుదల చేసిన మొదటి విడత పనులు పూర్తయినట్లు జనవికాస గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యదర్శి పి. సంపత్ కుమార్ తెలిపారు.

# పక్కా కమర్షియల్‌గా ఉంటుందన్న గోపీచంద్

గోపీచంద్ – రాశి ఖన్నా జంటగా దర్శకుడు మారుతి 'పక్కా కమర్షియల్' సినిమాను రూపొందించాడు.



గీతా ఆర్ట్స్, యూవీ వారు కలిసి ఈ సినిమాను నిర్మించారు. సత్యరాజ్ .. రావు రమేశ్ .. అనసూయ ముఖ్యమైన పాత్రలను పోషించిన ఈ సినిమాకి జేక్స్ బిజోయ్ సంగీతాన్ని సమకూర్చాడు. జులై 1వ తేదీన ఈ సినిమాను భారీ స్థాయిలో విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఈ సినిమా ప్రమోషన్స్ ఊపందు కున్నాయి. ఈ కథను రాసుకున్న తరువాత గోపీచంద్ గారిని కలుసుకోవడం జరిగింది. అంతేగానీ గోపీచంద్ గారిని దృష్టిలో పెట్టుకుని రాసిన కథ కాదు. ఇంతవరకూ నేను చేసిన సినిమాల్లో కామెడీ ఉంది. కానీ ఈ సినిమాలో దాని వాటా ఎక్కువగా ఉంటుంది. గీతా ఆర్ట్స్ వారితోనే ఎక్కువ సినిమాలు చేయడానికి కారణం వాళ్లు నన్ను గుత్తాకి తీసుకోవడమే. అందువల్లనే వాళ్లతో కలిసి అక్కడక్కడే తిరుగుతూ ఉంటాను. ఇక యూవీ వాళ్లు కూడా నాకు మంచి ఫ్రెండ్సే. థియేటర్లు కళకళలాడాలనే ఉద్దేశంతోనే టిక్కెట్ల రేట్లు అందుబాటులో ఉంచామని చెప్పాడు. గోపీచంద్ మాట్లాడుతూ .. 'నా సినిమాల్లో యాక్షన్ ఎక్కువగా ఉంటుంది. ఈ సినిమాలో ఆ యాక్షన్ అనేది కామెడీని కలుపుకుని నడుస్తుంది. ఇంతకుముందు చేసిన 'రణం' .. 'లౌక్యం' తరహాలో ఈ సినిమా ఉంటుంది. నా హీరోయిజం ఎంతమాత్రం తగ్గకుండా కామెడీ ఉంటుంది .. అదీ కొత్తగా ఉంటుంది. నా సినిమాల టైటిల్స్ విషయంలో నాకు ఎలాంటి సెంటిమెంట్స్ లేవు. గతంలో కొన్ని టైటిల్స్ విష యంలో అలా జరగడం వలన అలా అనుకున్నారంతే' అని అన్నారు. ఒక రాశి ఖన్నా మాట్లాడుతూ .. 'చాలా కాలం తరువాత మళ్లీ ఒక మంచి పాత్ర దొరికింది. ఈ పాత్ర నాకు బాగా నచ్చింది .. ఆడియన్స్ కి వెంటనే కనెక్ట్ అవుతుంది. నా పెళ్లి విషయానికి వస్తే అది దేవుడి చేతిలో ఉంది. పేరెంట్స్ సంబంధాలు చూస్తున్నారు' అంటూ చెప్పుకొచ్చింది.

## కాజల్‌తో నటింపచేసేందుకు
# నిర్మాతల యత్నాలు

కాజల్ అగర్వాల్ ప్రస్తుతం అమ్మతనంను ఆస్వాదిస్తూ ఉంది. హీరోయిన్ గా ఆమె బిజీగా ఉన్న సమయంలోనే పెళ్లి చేసుకుని తల్లి అయ్యింది. కాజల్ అగర్వాల్ కూడా సెకండ్ ఇన్నింగ్స్ ను మొదలు పెట్టబోతుందనే వార్తలు వచ్చాయి. చందమామ బ్యూటీ కాజల్ అగర్వాల్ తల్లి అయినా కూడా ఆమె అందం ఏమాత్రం తగ్గలేదు అని ఆమె తాజా ఫోటో షూట్ ను చూస్తే అర్థం అవుతుంది. అందుకే ఆమెను మళ్లీ తమ సినిమాల్లో నటింపజేసేందుకు ఇద్దరు ముగ్గురు నిర్మాతలు ఆమెను సంప్రదించేందుకు ప్రయత్నించారట. కాని ఆమె సున్నితంగా ఆ ఆఫర్ లను తిరస్కరించినట్లుగా సమాచారం అందుతోంది. ప్రస్తుతం అమ్మతనంను ఆస్వాదిస్తున్న కాజల్ అగర్వాల్ తదుపరి సినిమాను కమిట్ అవ్వడానికి వచ్చే ఏడాది వరకు వెయిట్ చేయాలని భావిస్తుందట. గర్భం దాల్చడం వల్ల కాజల్ అగర్వాల్ కాస్త వెయిట్ పెరిగిన విషయం తెల్సిందే. ఆ కారణంగానే కొన్నాళ్ల పాటు వెయిట్ చేసి ఆ తర్వాత సినిమాల్లో రీ ఎంట్రీ ఇవ్వాలని కాజల్ భావిస్తుందట. టాలీవుడ్ లో దాదాపు యంగ్ స్టార్ హీరోలు అందరితో కలిసి నటించిన ఈ అమ్మడు చిన్న హీరోలతో కూడా నటించి అత్యధిక హీరోలతో నటించిన ఘనత దక్కించుకుంది. హీరోయిన్ గా ఈమె చేసిన పాత్రలు కూడా చాలా ఎక్కువే ఉన్నాయి. అందుకే ఈమె మళ్లీ సినిమాల్లో నటించాలని.. వరుసగా సినిమాలు చేయాలని అది కూడా హీరోయిన్ గా సినిమా లు చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. అది వచ్చే సంవత్సరం సాధ్యం అవుతుందని ఆమె సన్నిహితుల ద్వారా తెలుస్తోంది.



## ప్రభాస్ రేంజ్‌కు తగ్గట్లుగా
# సినిమా ఉంటుంది
### దర్శకుడు మారుతి అభిప్రాయం



టాలీవుడ్‌లో కామెడీ ఎంటర్ టైనర్స్‌కు అసలైన చిరునామా దర్శకుడు మారుతి. స్టార్ హీరోలతో చేసినా అదే ఫార్మేట్‌ను అనుసరిస్తాడు. తాజాగా గోపీచంద్ హీరోగా 'పక్కా కమర్షియల్'అనే మూవీని వినోదాత్మకంగా తెరకెక్కించిన మారుతి.. ఆ చిత్రాన్ని జూలై 1న థియేటర్స్ లోకి వదలుతున్నాడు. తదుపరిగా మారుతి పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తో ఓ సినిమా చేయబోతున్న సంగతి తెలిసిందే. ఇంకా అధికారికంగా ప్రకటించనప్పటికీ.. 'పక్కా కమర్షియల్' ప్రమోషన్స్‌లో భాగంగా జరిగిన మీడియా ఇంటరాక్షన్‌లో ప్రభాస్ తో చేయబోయే సినిమాకు సంబంధించిన ఆసక్తికరమైన విశేషాల్ని వెల్లడించాడు. ప్రభాస్, మారుతి కాంబో అనేసరికి అనేక సందేహాలు తలెత్తాయి. అంత పెద్ద హీరోని మారుతి హ్యాండిల్ చేయగలడా? ఎలాంటి కథాంశంతో అభిమానుల్ని మెప్పిస్తాడు? అనే కామెంట్స్ వచ్చాయి. వాటన్నిటికీ మారుతి తనదైన శైలిలో సమాధానం చెప్పి.. అభిమానులకు ఊరట కలిగించాడు. ప్రభాస్ తో సినిమా తీయడం అన్నది ఖరారైపోయింది. నా మార్క్ సినిమాకి ప్రభాస్ యాక్షన్ తోడవుతోంది. ప్రభాస్ కు నేను పెద్ద అభిమానిని. ఆయన సినిమాలు ఎలా ఉండాలని నేను కోరుకుంటానో.. ఆయన్న అలాగే చూపిస్తాను. ప్రభాస్ ఫ్యాన్స్ ఆశించే విధంగానే ఈ సినిమా ఉంటుంది. ఒక బుజ్జిగాడు , ఒక డార్లింగ్ తరహా కథనే ఆయనకి వినిపించాను. ఆ సినిమాలకు మించి ఈ సినిమా ఉంటుంది'.. అని మారుతి తెలిపాడు. ఈ సినిమాకి 'రాజా డీలక్స్' అనే టైటిల్ ను ఖాయం చేసినట్టు ఇదివరకే వార్తలొచ్చాయి. ఆ టైటిల్ ను ఖాయం చేస్తున్నట్టు కానీ, లేదా వేరే టైటిల్ ను కన్ఫర్మ్ చేస్తున్నట్టుగానీ ఇంతవరకూ ఎలాంటి సమాచారం లేదు. ఇంకా ఈ సినిమాలో ముగ్గురు కథానాయికలు నటిస్తున్నట్టు.. అనుష్క, మాళవికా మోహనన్ పేర్లు పరిశీలనలో ఉన్నట్టు వార్తలొచ్చాయి. వాటి విషయంలోనూ ఇంకా క్లారిటీ రాలేదు. 'పక్కా కమర్షియల్' చిత్రం విడుదల కాగానే. మారుతి ఈ సినిమాకు షిఫ్ట్ కానున్నాడు.

## కన్నడ సినిమాతో
# మళ్లీ జెనీలియా తెరంగేట్రం



నటి జెనీలియా వెండితెరపై మళ్లీ సందడి చేసేందుకు సిద్ధమైందని గత కొద్ది రోజులుగా ప్రచారం సాగుతోంది. గాలి జనార్దన్‌రెడ్డి కుమారుడు కిరిటీ కథానాయకుడిగా రూపొందుతున్న చిత్రంలో ఆమె ఓ కీలక పాత్రలో నటిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ఆ పాత్ర ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీ సీఈవో అని తెలుస్తోంది. ఇందులో నటిస్తే జెనీలియా పదేళ్ల తర్వాత తెరపై మెరవనుందని అనుకోవచ్చు. గాలి జనార్దన్‌రెడ్డి కుమారుడు కిరిటీ కథానాయకుడిగా రూపొందుతున్న చిత్రంలో ఆమె ఓ కీలక పాత్రలో నటిస్తున్నట్లు గత కొద్ది రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఈ పాత్రకు కథలో ప్రాధాన్యమున్నట్లు చెబుతున్నారు. తెలుగు-కన్నడ భాషల్లో రూపొందుతున్న ఈ చిత్రంలో శ్రీలీల కథానాయిక. రాధాకృష్ణ తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని వారాహి చలన చిత్రం బ్యానర్‌పై సాయి కొర్రపాటి నిర్మిస్తున్నారు. దేవీశ్రీప్రసాద్ దీనికి స్వరాలందిస్తున్నారు. కన్నడ ప్రముఖ నటుడు రవిచంద్రన్ ఇందులో మరో ముఖ్య పాత్ర పోషిస్తున్నాడు. ఈ సినిమాతో పదేళ్ల క్రితం తెలుగు చిత్రం 'నా ఇష్టం' తర్వాత జెనీలియ తెరపై కన్పించినట్లవుతుంది. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుంది.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com